## శ్రీ కాళీ వనాశ్రమంలో జరిగిన శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవ దృశ్యములు



దీక్షా స్వీకరణ



కుంకుమ పూజ



# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక


**శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా**

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com



**సంపాదక వర్గము**

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సి.వి. రమణ బాబు

పి.యస్.ఆర్.కె. ప్రసాద్

కె. మురళీ మోహన వర్మ



సంపుటి 41 సంచిక 3
పేజీలు 44
నవంబర్ 2021

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్ , A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

Printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor PALURI SIVA RAMA KALI PRASAD


**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**


దాశరథీ శతకము ............................ ..........4

శ్రీబాబూజీ ఉవాచ........................................ 5

అమ్మమాట.................................... ............ 7

అగస్త్య హృదయం ....................... ..............10

అమ్మలగన్నయమ్మ ......................................12

ఆత్మ ................................ ........................................15

డ్రైవర్ - బాబు ................................................17

ఛాందోగ్యోపనిషత్ సారం.........................19

జనకుడు ............. ........................................ 21

బాబూజీతో అనుభవాలు ............................25

గురుశక్తి..................... ................. ............... 27

కైవల్యోపనిషత్ ... .........................................29

శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు .....................31

అక్కమహాదేవి ...............................................32

నిరీక్షణ .............................. ...............................34

సద్గురు ............................................... ................36

సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....38

విష్ణు కథలు ....... ............................ ...................40

## దాశరథీ శతకము - భద్రాచల రామదాసు

**16) ముప్పన గాలకింకరులు ముంగిటవచ్చినవేళ, రోగముల్**
**గొప్పరమైనచో గఫము కుత్తుక నిండినవేళ, బాంధవుల్**
**గప్పినవేళ, మీస్మరణ గల్గునో గల్గదో నాటి కిప్పుడే**
**తప్పకచేతు మీభజన దాశరథీ కరుణాపయోనిధీ!**

భావం - ముసలితనమున యమభటులు వాకిట ముందునకు వచ్చి యుండగా, రోగ మెక్కువై కఫము గొంతులో నిండినప్పుడు, బంధువులు చుట్టు కొన్నప్పుడు మిమ్ము తలతునో తలపలేనో, భజింతునో, భజింపలేనో కాబట్టి యిప్పుడే యా పని నెరవేర్చెదను.




*అసలు మనం భద్రపరచుకోవలసినవి ఏవి?
*రైలు సడెన్ బ్రేక్ వేసినట్లుగా ఎందుకు ఆగిపోయింది?
*మనస్సు అయస్కాంతం లాగా ఏకాగ్రమవ్వాలంటే ఏం చేయాలి?
*పెద్దలు దేనిని చెరువులో నాచుతో పోల్చారు?
*తిరుప్పావైతో సాటిరాగల గేయాలు ఏవి?
*కృష్ణుడు పిలిస్తే హనుమంతుడు ఎందుకు వెళ్ళలేదు?
*నిజమైన మాతృత్వం అంటే ఏమిటి?
*మహారాజు త్రాచుపామున్న కుండలో చెయ్యి ఎందుకు పెట్టాడు?
*కాల సర్పం కోరలు ఏవి?
*గోచీల కోసం పరుగులు పెట్టింది ఎవరు?

***సమాధానాలు లోపలి పేజీలలో.............................***

# శ్రీ బాబూజీ ఉవాచ

- కీ.శే. పరాశర ప్రసాద్

6-12-1980

ఈరోజు సాయంత్రం 7గం॥లకు ఆశ్రమానికి చేరేసరికి సంకీర్తన జరుగుతున్నది. శ్రీ బాబూజీ ప్రార్థనా మందిరంలో ఉపన్యాసం ఇస్తున్నారు. "మానవుడు వాంఛ, ఆశలపై మనస్సు నిలుపుకొని విషవలయంలో చిక్కుకుంటాడు. మనస్సు ఎప్పుడూ ఏదో ఒకదానిని వాంఛిస్తుంది.



ఉదాహరణకు ఒక ఉద్యోగస్తుడు ఉన్నాడనుకోండి. అతనికి స్వగృహంలేదు. అతనికి వచ్చే ధనము కేవలం అతని భుక్తికే సరిపోతుంది అనుకుందాం. ఆ వ్యక్తి మంచి భక్తుడు. కాని అతని మనస్సులో గృహంకావాలని వాంఛ కలిగి ఉంది. భగవానుడు దయామయుడు కాబట్టి గృహాన్ని ఇచ్చాడు.

ఆ తర్వాత స్వతంత్రంగా వ్యాపారంచేసి ధనం సంపాదించాలనే వాంఛ ఉంటుంది. భగవానుడు దానిని కూడా ప్రసాదించాడు. ఇంకా ధనాన్ని కోరుకుంటాడు. ఆ తర్వాత కారు ఉంటే ఎంత బాగుంటుంది అనుకుంటాడు. అది కూడా అనుగ్రహించాడు. ఇంట్లో కొంత మూలధనం ఉంటే ఏ బాధా ఉండదుకదా! అనుకుంటాడు. దాని తర్వాత తన కుమార్తెకు ధనాన్ని కోరుకుంటాడు. తనకి ఇంకా పెద్ద భవంతి వుంటే బాగుండును అనుకుంటాడు. ఇలా కోర్కెల పరంపరతో మనస్సు విషయాదులపైననే ఉంటుంది. ఆశాపాశములలో చిక్కుకుని వుంటుంది.

ఇంతలో వార్ధక్యం ముంచుకొచ్చింది. ఇంక సాధించేది ఏముంది? కాలుడు సమయం కోసం ఎదురుచూస్తాడు. ఇంక చేసేది ఏముంది? జననమరణ విషవలయంలో చిక్కుకొని దుఃఖానికి గురి అవుతాడు. శాంతి ఉండదు. శ్లేష్మంలో పడిన ఈగవలె గిలగిలా కొట్టుకుని

తుదకు పతనమవుతాడు. కుడితిలో పడ్డ ఎలుక కూడా అంతే కదా! మరి మానవుడికి మాత్రం తప్పేది ఏముంది?

చూశారా! మానవుడు కోరి తన కష్టాలను తాను తెచ్చిపెట్టుకుంటున్నాడు. మనస్సు ఎప్పుడైతే ఆశ, వాంఛలలో చిక్కుకుందో కాలుడి బారిపడి కాలసర్పం యొక్క కోరల్లో ఇరుక్కుపోతాడు. కాలసర్పానికి గల నాలుగు కోరలు వంపు తిరిగి ఉండి దానినుండి తప్పించుకోవటానికి వీలు ఉండదు. అట్టి మనస్సుని కాలసర్పం నుండి రక్షించాలంటే సత్యగురువు కావాలి. వాంఛతో కూడిన మనస్సు, ఆశాతరంగాలలో చిక్కుకున్న మనస్సును, కాలసర్పం యొక్క కోరలలో చిక్కుకున్న మనస్సును పరిరక్షించేందుకు సత్యగురువు వద్ద కావలసిన ఔషధము ఉంటుంది. ఆ ఔషధాన్ని ఎవరు సేవిస్తారో వారు రక్షింపబడతారు. కాని ఆ ఔషధాన్ని నియమంగా నిత్యము సేవించాలి. అంతేకాక ఆ ఔషధానికి పథ్య, పానాదులతో కూడిన నియమాలు వుంటాయి. వాటిని జాగ్రత్తగా పాటించాలి. అలా ఔషధాన్ని సేవించిన వారికి ఆశాపూరితమైన మనస్సు, ఆలోచనచేసే చిత్తము, నిర్ణయించే బుద్ధి, క్రియచేసే అహంకారము, సత్యము, శాంతి, దయ, ప్రేమగా మారతాయి. అప్పుడు కాలసర్పం యొక్క కోరలగురించి భయపడ వలసిన పనేముంది? ఆ కోరలు విషయరహితమైనాయి. విషయ రహితమైన మనస్సు గురుదేవుని లక్ష్యార్థమునందే నిలిచి క్రమేపీ ఆ రూపమునే నిలుపుకొని తదాకారాన్ని పొందుతుంది.

అట్టి మానవుడు అసలు నేను ఎవరిని? అనే తపన, లేదా ఆవేదన కలిగి ఉండాలి. ఆ తపనే చివరికి సందేహనివృత్తి చేస్తుంది. తానెవరో తాను తెలుసుకుంటాడు. తానే పరమహంస స్వరూపుడనని గ్రహిస్తాడు. శాశ్వతానందాన్ని పొందుతాడు. అదే మోక్షస్థితి. అదే ముక్తి. దానిని పొందటానికి భగవానుడు మీపై కృపారసము వర్షించుగాక" అని శ్రీ బాబూజీ భక్తులను ఆశీర్వదించి లోపలికి వెళ్ళిపోయారు.

## అమ్మ మాట

- జపమాలా ప్రసాద

***మనం దాచుకోవలసినది ఏది?***

మన జీవితంలో ఇంతవరకూ ఏం చేశామో, ఏం చేస్తున్నామో, ఇంకేమి సాధించాలో అన్నది ఎవరికివారు వేసుకోవలసిన ప్రశ్న. మన ఆయుష్షు ఇంకా ఎంతకాలం వున్నదో, అది ఎవరికెరుక? అది మనని సృష్టించిన వాడికే తెలుసు. దేనిని ఆధారంగా చేసుకుని మన జీవితం నడుస్తోంది? మనం 'తెలిసి' బ్రతకాలి.



భగవంతుడు మనకి 'బుద్ధి' అనే ఒక గొప్ప ఇంద్రియాన్నిచ్చాడు. ఆహార, నిద్రా, భయ, మైధునాదులు మనకూ మిగతా జీవరాశు లకీ సమానమే. కానీ, ఈ బుద్ధి అనే ప్రత్యేక ఇంద్రియం ద్వారా, మానవులకు సత్యమేదో, అసత్యమేదో, నిత్యమేదో, అనిత్యమేదో, ఆత్మ అంటే ఏమిటో, అనాత్మ అంటే ఏమిటో తెలుసుకునే వివేచనా శక్తిని భగవంతుడు మానవులకే ఇచ్చాడు. దానిని మనం చక్కగా వినియోగించుకుని ఎంతో లబ్ధిని పొందవచ్చు. ఆత్మజ్ఞానం కూడా కొంతవరకూ బుద్ధికి అందవచ్చేననేమో గీతాచార్యుడు **బుద్ధిగ్రాహ్యమతీంద్రియమ్** అని శెలవిచ్చాడు.

బుద్ధిని సరిగా వినియోగించుకోని నాడు మానవుడు పశువు కన్నా హీనుడవుతాడు. ద్విపాద పశువు అని పిలిపించుకుంటాడు. మిగతా జీవరాశులకు బుద్ధి లేకపోయినా, వాటికి దాచుకోవడం తెలియదు. కానీ, మానవులో? మనకే కాక, మన తరతరాలవారందరూ జీవించడానికి కావలసినంత సంపాదించాలని రాత్రింబవళ్ళు కష్టపడతారు. మన జీవితాంతం సంసారం సాఫీగా వెళ్ళబుచ్చడానికి కావలసినంత సంపాదించి, దాచుకోవడంలో తప్పులేదు. కానీ, ధన, కనక, వస్తు, వాహనాలే జీవిత పరమార్థమనుకోవడం చాలా హీనం. ఇంతే కాదు, మానవుడు తిండి వస్తువులో కూడా తనకి, తనవారికి దాచిపెట్టడంలో చాలా నిపుణుడు. దానికి తగ్గట్టుగానే పెద్ద పెద్ద బీరువాలంత ఫ్రిడ్జ్‌లు! ఇవన్నీ దాచుకోవడం బాగా తెలుసు!

కానీ, మనం అసలు దాచుకోవలసినవి, భద్రపరచుకోవలసినవి ఏవి అంటే, మహాత్ముల వాక్యాలు. అంటే భద్రంగా ఇనప్పెట్టెలో దాచుకోవడం కాదు. ఆ దివ్య జ్ఞాన బోధని మన హృదయ పేటికలోను, మెదడులోను భద్రపరచుకోవాలి. ఆ బోధను మాటిమాటికి మననం చేసుకోవాలి. అది మన జీవిత పరమార్థమేమిటో తెలియజేస్తుంది. మన నిత్య జీవితంలో వచ్చే ఒడిదుడుకులకి, ప్రపంచంలో ఎదుర్కొనే సమస్యలకి పరిష్కారం సూచించి, మనను రక్షిస్తుంది.

అందుకనే ఏది మానినా, సత్సంగాన్ని మాత్రం మానుకోకూడదు. శ్రీగురుదేవులు మనకి నవరాత్రుల దీక్షలో కూడా సత్సంగానికే పెద్ద పీట వేశారు. ఉదయం 8గం. నుండి మధ్యాహ్నం 1గం. వరకు ఇప్పుడు మనం పెట్టుకుంటున్నాము. కానీ, స్వామివారి కాలంలో కాలానికి తావే వుండేది కాదు!

నవరాత్రులు పూర్తి చేసుకుని, ఇప్పుడు స్వామి పుణ్యారాధన వరకూ వచ్చేశాం! ఈ దీక్షలు చేయడం వలన మనకేమైనా లాభం వున్నదా? పూజ అవసరమా? బోధ అవసరమా? ప్రసాదాలు కావాలంటే పూజలు చేయాలి! కేవలం పళ్ళు, పూలు తెచ్చి చేసే పూజ సామాన్య పూజ. కానీ, దానిని మించిన విశేష పూజ మరొకటి వున్నది. అదే మానసిక పూజ. దానికి బాహ్యమైన వస్తువులతోనూ, ద్రవ్యంతోనూ అవసరం లేదు. కావలసినదల్లా ఏకాగ్రమైన భక్తి, నిశ్చలమైన మనస్సు.

మనం పూజ ఎందుకు చేసుకోవాలో, మనసారా ఎలా చేసుకోవాలో బోధ నేర్పిస్తుంది. ఇది కేవలం సత్య గురుదేవుల వలనే తెలుస్తుంది. గురుదేవులు మనలను పస్తులుండమనలేదు. అలాగని అతిగా తినమనీ అనలేదు. మితాహారం, మితభాషణ, మితనిద్ర ఇవి మూడూ సాధకునికి అత్యంత ముఖ్యమైనవి. ప్రసాదాలలో రుచులు చూడకూడదు. అంటే అది కేవలం పదార్థమనే భావన వుంటే చాలా తప్పు. ప్రసాదం అంటే ప్రకృష్టమైన సాధననిచ్చేది అని అర్థం. అది మనకి కలిగే సర్వదుఃఖాలకు హాని కలిగించి, తద్వారా మనశ్శాంతి లభిస్తుంది. **ప్రసాదే సర్వ దుఃఖానాం హానిరస్యోపజాయతే** అని గీతావాక్యం. మామూలు ప్రసాదాలు వ్యవహారాలు పెంచుకోవడం వలన అనారోగ్యం వస్తుంది. వంకాయ కూరలో నూనె ఎక్కువైతే యసిడిటి; ఉప్పు, కారం, పులుపు,

మసాలాలు ఎక్కువైతే రాగద్వేషాలు, కక్షలు పెరుగుతున్నాయి, టెన్షన్ వలన షుగర్ వ్యాధి వస్తోంది.

కనుక ఇవన్నీ తగ్గించుకుని, ఎంతవరకు వుండాలో అంతవరకే వుంటే అన్నిటికీ మంచిది. ఎవరయితే ధ్యానమనే ప్రక్రియలో విశ్రాంతి పొందుతారో, వారికెటువంటి లోటూ వుండదు. ఈ ధ్యానం ఎలా చేసుకోవాలో, పూజ ఎలా, ఎందుకు చేసుకోవాలో మన జీవిత పరమార్థ మేమిటో మనకు నేర్పించేది కేవలం సత్సంగం మాత్రమే.

కనుక శ్రీ గురుదేవుల పుణ్యారాధనలో అందరం కలసిమెలసి, భక్తి ప్రపత్తులతో, ఉత్సాహంతో సత్సంగం చేసుకుందాం. శ్రీ గురుదేవుల సేవలో తరిద్దాం. సోమరితనాన్ని పారద్రోలుదాం. శ్రీ గురుదేవులు మనందరికీ అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యాలను, అఖండ సాధనా సంపత్తినీ, ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాన్ని ప్రసాదించి సర్వదా రక్షించుగాక! సుఖీభవ! సుఖీభవ!!

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఆశ్రమవాసులు అయిన మాజేటి పాండురంగ నాథ్‌గారు 3-10-2021 ఆదివారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, తెనాలి వాస్తవ్యులయిన చీమకుర్తి శివకుమార్ 7-10-2021 గురువారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 80 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

# అగస్త్య హృదయం

గత సంచిక తరువాయి - వారణాసి కాళీ ప్రసాద్ U.S.A

**హరిదశ్వః సహస్రార్చిః సప్తసప్తిర్మరీచిమాన్।**

**తిమిరోన్మథనః శంభుస్త్వష్టా మార్తాండ అంశుమాన్ ॥**

**తాత్పర్యము** - ఆకుపచ్చని వర్ణము కలిగినవాడు, ఏడు అశ్వములతో కూడిన రథమును అధిరోహించినవాడు, కిరణ సమూహముతో తేజోమూర్తియై చీకట్లను పారద్రోలుచూ సుఖమునూ, శుభమునూ కలిగించువాడు, సకల జీవరాశులనూ శుష్కింపగల శక్తిమంతుడై, సర్వ సృష్టికీ కారణమైన ప్రకాశ స్వరూపుడు.

అర్థపరంగా ఈ శ్లోకము సప్తాశ్వరథారూఢుడై వెలుగులను విరజిమ్ముతూ సూర్యమండలములో వున్న ఆదిత్యుడిని గురించి వివరిస్తున్నా లోతుగా పరిశీలిస్తే గురువు యొక్క విరాట్ స్వరూపమును ఆవిష్కరిస్తోంది.

**తిమిరోన్మథనః** అన్న విశేషణము **గుశబ్దో అంధకారత్వాత్ రుశబ్దస్తన్నిరోధకః** అని చెప్పబడినట్లు అజ్ఞానమనే చీకట్లను పారద్రోలే గురు శబ్దమునకు ప్రమాణమై వుంది. శ్రీబాబూజీ మహరాజ్ 'వెలుతురు చీకటిని వెతుక్కుంటూ వచ్చినప్పుడు, చీకటి తన ఉనికిని కోల్పోయి, వెలుతురులోనే విలీనమై అదృశ్యమైపోతుంది. నీ సద్గురుమూర్తి యొక్క కృపవలన జ్ఞానస్పర్శ కలిగిన సాధకుడిలో అజ్ఞానము పటాపంచలై పోతుంది' అని శలవిచ్చారు. **తిమిరోన్మథనః** అన్న ప్రస్తావన ఆ చీకట్లను మథించి జ్ఞాన చక్షువులను ప్రసాదించే **జ్ఞానాంజన శలాకయా** గురు మూర్తికి సంకేతము. ఆ జ్ఞాన ప్రకాశరూపమునే పెంజీకటికావల ఏకాకృతి లో వెలిగే పరంజ్యోతి స్వరూపంగా, దానికి అభిన్నమై, మనందరి హృదయాలలో చిత్త్రకాశ రూపంలో విలసిల్లే హృదయబాబుగా మనం గుర్తించాలి. **మరీచిమాన్, అంశుమాన్** అన్న శబ్దములు ఆ ప్రకాశాన్ని సూచిస్తున్నాయి.

**ఓం బ్రహ్మజ్ఞాన ప్రదాయకాయనమః** అని మనతో కొలువబడుతూ, జ్ఞానప్రదాతలై బ్రహ్మానందమును ప్రసాదించగల సద్గురుదేవులనే **శంభుః** సుఖములనూ, శుభములనూ కలిగించేవాడు - అన్న శబ్దము

ప్రకటిస్తోంది. ఆయనే కాలస్వరూపుడని **సప్తసప్తి** అన్న శబ్దము తెలియ జేస్తోంది.

**త్వష్ట** అన్న శబ్దమునకు శిల్పి అని అర్థము. రాతి శిల నుండి శకలాలను తొలగించి, శిల్పమును తయారుచేసినట్లు మన చుట్టూ వున్న మాయను తొలగించి, మనలో వున్న గుణదోషములను ఒక్కొక్కటిగా నిర్మూలిస్తూ, మన నిజస్వరూపమును చూపించగల గురుదేవులను మించిన శిల్పి వుండరు కదా! శ్రీబాబూజీ 'ఉల్లిపాయ పొరలను ఒక్కొక్కటిగా తీసివేసినప్పుడు చివరకు తీసినవాడే మిగులుతాడు' అని శలవిస్తూ **తత్వమసి** అన్న మహావాక్యమును ఎంతో సరళంగా, సులభంగా బోధించారు.

**మార్తాండః** అన్న శబ్దముతో మృతాండములకు జీవము పోసేవాడు అనే కాక, **అంధకారేణ మృతమివ అండం బ్రహ్మాండం జీవయతి** అంటూ అజ్ఞానమనే అంధకారములో మృత సమానమై నిదురించే బ్రహ్మాండమును చైతన్యవంతము చేయువాడు అన్న భావమును గ్రహించాలి. అది కేవలం సర్వాధిష్ఠాన చైతన్య సమర్థ సద్గురు దేవులకే సాధ్యము. **ఓం అజ్ఞాన ధ్వాంత మార్తాండాయ నమః** అన్న శ్రీబాబు నామము ఇదే గురుశక్తిని తెలియజేస్తోంది.

ఈ విధంగా పైకి ఆదిత్యుని వర్ణనతో కనిపించే ఈ శ్లోకముతో గుహ్యంగా గురువే బ్రహ్మాండ నాయకుడైన సృష్టికర్త **మార్తాండః** అనీ, జీవాధారమైన హరితమును సృష్టింప కలిగిన కిరణములతో భాసిల్లుతూ కాల స్వరూపుడైన స్థితికర్త **హరిదశ్వః సప్తసప్తి** అనీ, సర్వ శుభములను కలిగించే లయకారకుడనీ **శంభు త్వష్టా** అన్నిటికీ మించిన పరబ్రహ్మ స్వరూపమైన పరంజ్యోతి **మరీచిమాన్** అనీ అగస్త్యులు శలవిస్తున్నారు.

- సశేషం

# అమ్మలగన్నయమ్మ

సేకరణ - వి. సాయి

బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో రాజద్వారంపై వుండే ఈ పద్యం గురించి తెలుసుకుందాం. **అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాలపెద్దమ్మ సురారులమ్మ కడుపారడి పుచ్చినయమ్మ దన్నులోనమ్మిన వేల్పుటమ్మల మనమ్ములనుండెడియమ్మ దుర్గ మాయమ్మ కృపాబ్ధి యిచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్!!** విజయవాడ కనకదుర్గమ్మ తల్లి కోవెలలో ఇప్పటికీ రాజద్వారం మీద ఈ పద్యం వ్రాసి వుంటుంది. ఈ పద్యం పైకి ఒకలా కనబడుతుంది. మీరు తెలిసికానీ, తెలియకకానీ, పోతనగారు వ్రాసిన పద్యములు కొన్ని నోటికి వచ్చినవి చదివినట్లు అయితే, అవి సత్ఫలితాన్ని ఇచ్చేస్తాయి.

ఎందుకంటే, మీరు కొన్ని కొన్ని చదవకూడదు, కొన్ని కొన్ని చేయకూడదు. ప్రక్కన గురువు వుంటే తప్ప మేరువును, శ్రీచక్రమును ఇంట్లో పెట్టి పూజ చేయలేరు. అది మనవల్ల కాదు. మీరు బీజాక్షరములను ఉపాసన చేయలేరు. అది కష్టము. కానీ, పోతనగారు ఈ దేశమునకు బహూకరించిన గొప్పకానుక ఆయన రచించిన భాగవత పద్యములు.

అమ్మలనుగన్న దేవతాస్త్రీలు అయిన వారి మనస్సుల యందు ఏ అమ్మవారు ఉన్నదో, అటువంటి అమ్మని మహత్వ, కవిత్వ, పటుత్వ సంపదల్ ఈ నాల్గింటి కోసమూ నమస్కరిస్తున్నాను. అటువంటి దుర్గమ్మ మాయమ్మ. ఇది ఆయన ఈ పద్యంలో చెప్పిన విషయం. మీరు చేయలేని ఒక చాలా కష్టమైన పనిని పోతనగారు చాలా తేలికగా, మీకు ప్రమాదం లేనిరీతిలో, మీతో చేయించడానికని ఇటువంటి ప్రయోగం చేశారు. అమ్మలగన్నయమ్మ - అమ్మలని చెప్పబడ్డవారెవరు? మనకు లలితా సహస్రం శ్రీమాతా అనే నామంతో ప్రారంభమవుతుంది. శ్రీమాతా అంటే 'శ'కార 'ర'కార 'ఈ'కారముల చేత సత్వ, రజస్తమో గుణాధీశులైన బ్రహ్మశక్తి, విష్ణుశక్తి, రుద్రశక్తులయిన, సర్వస్వతీ, లక్ష్మీ, రుద్రాణి ఈ ముగ్గురికీ అమ్మ. ఈ మూడు శక్తులను త్రిమూర్తులకు ఇచ్చినటువంటి పెద్దమ్మ ఎవరు వున్నదో ఆ యమ్మ! అంటే లలితా పరాభట్టారికా స్వరూపం. ఆ అమ్మవారికి దుర్గా స్వరూపమునకు భేదం లేదు. అందుకనే అమ్మలగన్నయమ్మ ముగురమ్మలమూలపుటమ్మ - ఆ ముగ్గురమ్మలే మనం మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతి స్వరూపములుగా కొలిచే తల్లులు. ఈ ముగురమ్మలమూలపుటమ్మ.

చాల పెద్దమ్మ - ఇది చాలా గమ్మత్తు అయిన మాట. చాల పెద్దమ్మ అనే మాటను సంస్కృతంలోకి తీసుకు వెడితే, మహాశక్తి అండ పిండ బ్రహ్మాండముల అంతటా నిండిపోయిన బ్రహ్మాండమైన శక్తి స్వరూపం! ఈ శక్తి స్వరూపిణి చిన్నా, పెద్దా భేదం లేకుండా సమస్త జీవరాశులలోనూ ఇమిడి వున్నది. అలా వుండటమనేదే మాతృత్వం. ఇది దయ. దీనిని సౌందర్యం అంటారు. దయకు సౌందర్యం అని పేరు. అది ప్రవహిస్తే, సౌందర్య లహరి.

అండపిండ బ్రహ్మాండములన్నిటినీ నిండిపోయి, ఈ భూమిని త్రిప్పుతూ లోకములన్నిటినీ త్రిప్పుతూ ఇవన్నీ తిరగడానికి కారణమయిన అమ్మవారెవరో, ఆ అమ్మ. సురారులమ్మ కడుపారడిపుచ్చినయమ్మ - సురారి అనగా దేవతలకు శత్రువులైనవారి అమ్మ. అనగా దితి. దితి అయ్యో! అని ఏడిచేటట్లుగా ఆవిడకు కడుపు శోకమును మిగిల్చినది. అనగా రాక్షసులు నశించడానికి కారణం అయిన అమ్మ. దేవతలలో శక్తిగా, ఈమె వుండబట్టే రాక్షసులు మరణించారు. తన్నులోనమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ - ఇది ఒక గొప్ప మాట. అమ్మవారిని మనస్సులో నమ్ముకుని, ఆ శక్తితో తిరుగుతున్నవారెవరు? బ్రాహ్మీ, మహేశ్వరీ, వైష్ణవీ, మాహేంద్రీ, చాముండ, కౌమారీ, వారాహీ, మహాలక్ష్మీ. మనకు సంప్రదాయంలో అష్టమాతృకలు అని వున్నారు. వాళ్ళను మనం ఈ ఎనిమిది పేర్లతో పిలుస్తూ వుంటాము. ఈ అష్టమాతృకలు శ్రీచక్రంలో దేవతలుగా వుంటారు. వీరు నిరంతరం అమ్మవారిని లోపల కొలుస్తూ, అమ్మవారి వలన శక్తిని పొంది, మనలను ఉద్ధరిస్తూ వుంటారు. ఈ ఎనమండుగురినే మనం కొలుస్తూ వుంటాము.

రక్తాంబరాం, రక్తవర్ణాం, రక్తసౌభాగ్య సుందరాం, వైష్ణవీం, శక్తిమద్భుతాం - అంటారు దేవీభాగవతంలో వ్యాసులవారు. ఈ ఎనమండుగురికీ శక్తినిచ్చిన అమ్మవారెవరో, ఆవిడే వేల్పుటమ్మల మనమ్ములనుండెడి యమ్మ దుర్గ మా యమ్మ. ఈ దుర్గమ్మ వున్నదే - లలితా పరాభట్టారికా - ఆ యమ్మ మా యమ్మ. మహత్వ, కవిత్వ, పటుత్వ సంపదల్ - ఇప్పుడు ఆవిడ నాకు దయతో ఈ నాలుగూ ఇవ్వాలి. నాకు అర్హత వున్నదని ఇవ్వమనడం లేదు. దయతో ఇవ్వాలి. అమ్మవారికి 'శాక్తేయప్రణవములు' అని కొన్ని బీజాక్షరములు వున్నాయి. ఓం ఐం హ్రీం శ్రీం క్లీం సౌః - ఆరింటిని శాక్తేయ ప్రణవములు అని పిలుస్తారు.

దానిని ఎలా పడితే అలా ఉపాసన చేయకూడదు. కాబట్టి బీజాక్షరములను అన్ని వేళలా ఉపాసన చేయలేము. కానీ, ఇప్పుడు పోతనగారు ఒక గొప్ప ప్రయోగం చేశారు.

మహత్వమునకు బీజాక్షరము ఓం, కవిత్వమునకు బీజాక్షరం ఐం, పటుత్వమునకు బీజాక్షరము హ్రీం, సంపదలకు బీజాక్షరం శ్రీం. ఇప్పుడు ఓం ఐం హ్రీం శ్రీం అమ్మలగన్నయమ్మ శ్రీమాత్రే నమః - మీరు బీజాక్షరములతో అస్తమానూ అలా అనడానికి వీలులేదు. కానీ, మీరు రైలులో కూర్చున్నా, బస్సులో కూర్చున్నా, స్నానం చేయకుండా కూడా, ఎక్కడ వున్నా కూడా అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ అంటున్నారనుకోండి, అప్పుడు మీరు మరో రూపంలో ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః అనేస్తున్నారు. మీరు అస్తమానూ అమ్మను తలచుకున్నట్లు అవుతుంది. అప్పుడు అమ్మవారు చాలా త్వరగా మీకు పలుకుతుంది. అందుకే లలితాసహస్రం శ్రీమాతా అంటూ అమ్మతనంతో ప్రారంభమవుతుంది. ఆవిడ రాజరాజేశ్వరి. అయినా ఆవిడ ముందు అమ్మ అమ్మ అనేసరికి ఆవిడ పొంగిపోతుంది. ఇన్నిమార్లు ఆ పద్యం ద్వారా అటూఇటూ అమ్మను మీరు పిలుస్తుంటే, విసుక్కోవడం చేతకాని, దయాస్వరూపిణి అయిన అమ్మ మీ కోరికను తీరుస్తుంది. ఈ విధంగా పోతనగారు శ్రీవిద్యా రహస్యములన్నింటినీ ఔపోసన పట్టి తెలుగువారందరికీ ఒక మహత్తరమైన కానుకను బహూకరించిన మహాపురుషుడు. ఆయన ఒక ఋషి. అందుకని ఆ పద్యమును అనుగ్రహించారు.

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా నవంబర్, డిసెంబర్ 2021 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోనండి.

***నవంబర్ 2021 :*** AS 4887, 6122, 6689, 6765, 6790, 7450, 7609, 8473, 8478, LM 4284, 4286, 4287, 4288, 4302.

***డిసెంబర్ 2021 :*** AS 2424, 2994, 4955, 6466, 8430, 8493 to 8498, 8553, 8568 to 8570, 8572 to 8580, 8582 to 8592, LM 4290, 4296, 4298, 4300, 4301, 4303, 4305 to 4307

## ఆత్మ

- ఎన్. కుట్టీ

**నతత్ర సూర్యోభాతి న చంద్ర తారకం। నేమా విద్యుతో భాంతి కుతో ఽ యమగ్నిః**
**తమేవ భాంత మనుభాతి సర్వం। తస్య భాసా సర్వ మిదం విభాతి ॥**

ఆత్మలో సూర్యుడు ప్రకాశించడు. నక్షత్రాలు వుండవు. మెరుపులు వుండవు. ఆత్మలో వుండేది వెలుగే. ఆత్మ అందరి హృదయాలలో వున్నది. ఆత్మ బ్రహ్మం. అన్ని లోకాలూ ఆత్మలోనే వున్నాయి. సద్గురువు అన్నా, ఆత్మ అన్నా, చైతన్యమన్నా, నేను అన్నా, బ్రహ్మమన్నా ఒక్కటే.

ఆత్మలో మలినం లేదు. ఆత్మను దర్శించిన జ్ఞానులు, లేక ద్రష్టలు ఆనందం అనుభవిస్తూ వుంటారు. ఆ ఆనందమే ఆత్మ. ఆ ఆత్మానందాన్ని వారు పొందుతారు. ఆత్మ, లేక చైతన్యం వలనే అగ్ని దహించబడుతుంది, సూర్యుడు ప్రకాశిస్తాడు. వరుణ దేవుడు వర్షాన్ని కురిపిస్తాడు. మృత్యువు కూడా ఆత్మ, లేక చైతన్యం యొక్క ఆజ్ఞ ప్రకారమే సంభవిస్తుంది. ఆత్మకు ఆత్మయే గురువు. ఆత్మలో చీకటి లేదు. చీకటి వెలుతురును కప్పి వుంచుతుంది. ఆత్మలో వుండేది కేవలం వెలుతురే. ఆత్మను ఈ కన్నులతో చూడలేము, బుద్ధి యొక్క సహాయముతో, మనస్సుతో ఆత్మను చూడగలము. దీనిని మన కన్నుల ద్వారా, మాటల ద్వారా, మనస్సు ద్వారా తెలుసుకోలేము. కేవలం సద్గురు సహాయంతో మాత్రమే తెలుసుకోగలము. ఆత్మ మాయాతీతము, గుణాతీతము.

ఈ శరీరం వుండగానే సంసార బంధం నుండి విముక్తి పొందాలి. అలా కాకపోతే మళ్ళీ మళ్ళీ అనేక జన్మలు ఎత్తవలసి వస్తుంది. అనేక లోకాలలో మళ్ళీ మళ్ళీ పుట్టవలసి వస్తుంది. ఈ శరీరం వుండగానే సద్గురువు తెలిపిన ప్రకారం సత్సంగ శ్రవణ, మనన, నిదిధ్యాసల ద్వారా ఆత్మను తెలుసుకోవాలి. మనలోని ఆత్మ బొటన వ్రేలంత వుంటుంది. అదే పురుషుడు. అతడిని శరీరం నుండి తప్పించాలి. ఈ ఆత్మలో కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు, ఈర్ష్య, అసూయలు, అహంకార మమకారాలు లేవు. ఇది ఒక చోట వుండదు. ఆత్మలో ప్రశాంతత వుంటుంది. అక్కడ ఏ బాధా వుండదు. ప్రపంచ దృష్టి వుండదు.

ఆత్మకు చావు పుట్టుకలు లేవు. ఆత్మయే బ్రహ్మ. బ్రహ్మమే ఆత్మ. గీతాచార్యుడు లాంటి సద్గురువు లభిస్తే ఆత్మానందాన్ని తేలికగా పొందవచ్చు. ఘటము విచ్ఛిన్నము అవుతుంది. కానీ ఆకాశము

విచ్ఛిన్నము కాదు. ఆకాశమంతా ఒకటి గానే వుంటుంది. అదే ఆత్మ. అదే నీవు. ఈ ఆత్మ స్త్రీ కాదు, పురుషుడు కాదు, నపుంసకుడు కాదు. మరి ఈ ఆత్మ ఎవరు? అదియే బ్రహ్మము.

ఇంకా ఆలోచిస్తే, ఈ ఆత్మ బుద్ధి కాదు, ప్రాణము కాదు, ఇంద్రియాలు కాదు, మనస్సు కాదు, ప్రపంచము కాదు, భోక్త కాదు, చిత్రము కాదు. మరి ఈ ఆత్మ ఎవరు? అదే సద్గురువు, అదే నేను, అదే పరమాత్మ, అదే జీవ బ్రహ్మైక్యము, అదే ప్రజ్ఞానం బ్రహ్మ, అదే తత్వమసి.

## శ్రద్ధాంజలి

శ్రీబాబు చిరకాల భక్తులు, ఆశ్రమ వాస్తవ్యులయిన ఇందుకూరి కేశవరాజుగారు 18-10-2021 సోమవారం నాడు శ్రీసద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 79 సంవత్సరాలు. సద్గురుదేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నాము.

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

*** ప్రతి గురువారము అన్నార్తులకు, సాధువులకు అన్నదానం జరుగును***

**నవంబర్ 2021-**

3 బుధ - నరక చతుర్దశి

4 గురు - దీపావళి - శ్రీ సద్గురుపాదపూజ, భక్తసమారాధన

19 శుక్ర - (కార్తీక) గురు పూర్ణిమ - శ్రీసద్గురుపాదపూజ

29 సోమ - శ్రీ గురుదశమి - శ్రీసద్గురుపాదపూజ

**డిసెంబర్ 2021-**

16 గురు - ధనుర్మాస వ్రత ప్రారంభం. భక్తసమారాధన

18 శని - మార్గశిర పూర్ణిమ, దత్త జయంతి- శ్రీసద్గురుపాదపూజ

25 శని - క్రిస్మస్ - శ్రీ సద్గురుపాదపూజ

29 బుధ - శ్రీగురుదశమి - శ్రీసద్గురు పాదపూజ

# డ్రైవర్ - బాబు

ఎమ్. జగన్నాథరాజు

సమర్థ సద్గురువు సర్వ శక్తిమంతుడు. వారికి అసాధ్యమనేది ఏదీ లేదు. మానవమాత్రులు అసాధ్యం అనుకునేది సమర్థ సద్గురువుకు సుసాధ్యం. 'నల్లేరుపై బండి నడక' వంటిది. ఆశ్రమ స్థాపనకు ముందు జరిగిన ఆ సంఘటన పై విషయాన్ని మరోసారి ఋజువు చేస్తోంది...

శ్రీబాబు ఒకసారి భీమవరం నుండి రాజమండ్రి వెళ్ళే రైలులో ప్రయాణిస్తున్నారు. వారితోపాటుగా శ్రీ బందా సూర్యప్రకాశరావు (బందా తాతయ్య)గారు, శ్రీ కూనపరాజు నారాయణరాజు గారు, శ్రీ అచ్యుత చంద్రయ్య గారు, శ్రీ దామోజీపురపు శ్రీహరిరావుగారు, శ్రీ తణికెళ్ళ చలపతిగారు మొదలైన భక్తులతో కలసి ప్రయాణిస్తున్నారు.

ఎంతో సాధన చేసి, సిద్ధులు పొందిన ఒక స్త్రీ కూడా అదే పెట్టెలో, శ్రీబాబు కూర్చున్న చోటుకు దగ్గరలోనే కూర్చున్నారు. శ్రీబాబు మహాత్ముడని గ్రహించి, ఆమె ఆయన గురించి ఆలోచిస్తున్నారు. రైలు కదులుతోంది.

'బాబు మహాత్ములా? అయితే, మహిమలు ఏమీ చూపకుండా కూర్చున్నారేమిటి?' అని మీరు మనసులో అనుకుంటున్నారా?' అని శ్రీబాబు భక్తులను ప్రశ్నించారు. అందరూ కంగు తిన్నారు. 'లేదు బాబు మేము అలా అనుకోలేదు' అని లెంపలు వేసుకుంటూ ముక్తకంఠంతో పలికారు భక్తులందరూ. 'మీరు కాదులెండి. కానీ, ఒకరు అనుకుంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి కదా! నాకు వారు పరీక్ష పెట్టారు. పరీక్షలో నేను పాస్ అవ్వాలి కదా' అన్నారు శ్రీబాబు. ఏమీ అర్థం కాక అందరూ ఒకరిముఖాలు ఒకరు చూసుకున్నారు.

శ్రీబాబు తమ కుడికాలి బొటన వ్రేలును క్రిందికి నొక్కారు. అంతే! పరుగులు తీస్తున్న రైలు షడన్ బ్రేకు వేసినట్లుగా ఆగిపోయింది. బాబూజీ చర్యను ఎదురుగా కూర్చున్న ఆమె గమనించారు. ప్రతి పెట్టెలో వుండే 'రైలు గొలుసు'ను ఎవరైనా లాగారేమో అనుకుని, ఎందుకో, ఏమిటో కనుక్కోవడానికి గార్డు, డ్రైవరు ఒక్కొక్క పెట్టెను పరిశీలించు కుంటూ వస్తున్నారు. కొంతమంది ప్రయాణీకులు క్రిందకు దిగి పలురకాలుగా చర్చించుకుంటున్నారు. అన్ని పెట్టెలూ పరిశీలించారు.

రైలు ఆగే గొలుసును ఎవరు లాగారో వారిద్దరికీ అర్థం కాలేదు. ఆమె తన మనస్సులో 'నాది తప్పు అయిపోయింది బాబూ! నన్ను క్షమించండి' అని శ్రీబాబు పాదాలపై వ్రాలి, 'నన్ను క్షమించండి! మీ గురించి తప్పుగా ఆలోచించాను' అన్నారు.

శ్రీబాబు కరుణతో ఆమెను దీవించారు. 'ఎంతో సాధన చేసి, సాధించిన సిద్ధులను మానవుల శ్రేయస్సు కోసం ఉపయోగించాలి తప్ప, వాటిని ధన సంపాదన కోసం, కీర్తి కోసం వినియోగిస్తే ఎలా? మీరు ఒక్కరే సుఖంగా వుంటే చాలా? సిద్ధులు 'సర్వే జనాః సుఖినో భవన్తు' కొరకే అని భావించి, ఆ దిశగా ఆలోచించి, పని చేయాలి. మన చుట్టూ వుండేవారు సంతోషంగా వుంటే, ఆ సంతోషం మనది కాదా?' అని శ్రీబాబు ఆమెకు బోధించారు. ఆమె మనస్సు పరిపక్వత చెందినది.

'రైలు పోనిద్దామా?' అన్నారు శ్రీబాబు.

అందరూ చేతులు జోడించి, బాబుకు నమస్కరించారు. శ్రీబాబు తమ కాలి బొటన వ్రేలును పైకి లేపారు. తిరిగి రైలు తన ప్రయాణం కొనసాగించింది.

రైలు ఎలా ఆగిందో, తిరిగి ఎలా బయలుదేరిందో తెలియని అయోమయంలో వున్న గార్డు, డ్రైవర్ కూడా 'హమ్మయ్య!' అనుకుని ఊపిరి పీల్చుకున్నారు.

**శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవములు**
**7-10-2021 నుండి 16-10-2021 వరకు**
**జరిగిన**
**శ్రీ లలితా కోటి నామ పారాయణ**
**మొత్తం 1,43,41000**
**1 కోటి, 43 లక్షల 41వేలు**

# ఛాందోగ్యోపనిషత్ సారం

(గత సంచిక తరువాయి)

- సుషుమ్నా ప్రసాద

ఈ ఉపనిషత్తు అవాంతర వాక్యము ద్వారా కూడా ఈ పనిని సాధిస్తుంది. మహావాక్యమునకు దోహదం చేసేదానిని అవాంతర వాక్యము అంటాము. మహావాక్యమైన తత్త్వమసి అఖండమైన ఆత్మతత్వమును సాక్షాత్తుగా బోధిస్తుంది. దానిని అలా అందుకోగలిగితే మంచిదే. కానీ, అలా అందుకోలేని మధ్యమాధికారులు, మందాధికారుల కోసమే అవాంతర వాక్యం ఏర్పడింది.

శరీరాది అవయవముల కూడలి నుండి ఆత్మను విభజించి చూపుతుంది. అలా విభక్తమైన ఆత్మ అమూర్తమైన శుద్ధ చైతన్యమే. అందుచేత అది అఖండమైన ఏకాత్మగానే అనుభవానికి వస్తుంది. అంటే విభాగము చివరకు అవిభాగముగా పరిణమిస్తుంది.

ఇందులో విభాగదశను వర్ణించేది అవాంతరమైతే, అవిభాగ దశను వర్ణించేది మహావాక్యము. ఈ ఉపనిషత్తులోని ఆరవ అధ్యాయమంతా ఈ మహావాక్య వివరణతో నిండిపోయింది. పోతే, ఈ ఉపనిషత్తులో 7, 8 అధ్యాయాలు అవాంతర వాక్యాన్ని వర్ణిస్తాయి. 7వ అధ్యాయమంతా నారద సనత్కుమార సంవాదముతో నిండి వున్నది.

ఇందులో నామం దగ్గర నుండి ప్రాణం దాకా ఉత్తోరత్తరం గొప్పదని పేర్కొంటూ, ఆ ప్రాణం కంటే సత్యమైనది ఆత్మయే అని ప్రతిపాదిస్తాడు. అది ఎక్కడ వున్నది అని అడిగితే **సయేవాదస్తాత్స ఉపరితిష్ఠాత్** - అంటే అదే సర్వమూ వ్యాపించి వున్నదని, మరల అఖండ రూపమైన మహావాక్యార్థముగా ఉపసంహరిస్తాడు.

అలాగే చివరిదైన 8వ అధ్యాయం కూడా ఇంద్ర ప్రజాపతి సంవాదమనే వ్యాఖ్యతో ఈ ప్రక్రియనే మరో రూపంలో వర్ణింపబడుతుంది. జాగ్రత్స్వప్నసుషుప్తి అనే మూడు స్థానాల నుండి స్థానియైన జీవుడిని వేరుచేసి చూపుతారు. మొదట పితామహుడు, ఆ తరువాత సర్వాత్మస్వభావము, జీవుడి స్వరూపంగా చివరకు ముగిస్తాడు.

ఈ విధంగా **ద్విర్బద్ధం సంబద్ధం భవతి** - అన్నట్లు సూటిగా, ఘాటుగా, ఎడాపెడా వర్ణించడం మూలంగా తత్వమసి వాక్యార్థం సాధకుడి

చిత్తంలో బాగా హత్తుకుపోతుంది. ఇది మహావాక్యం, అవాంతర వాక్యమనే రెండు ప్రక్రియలతో సాధించడమే ఛాందోగ్యోపనిషత్‌లోని విశిష్ఠత. ఈ ఉపనిషత్సారమేమంటే, తత్వమసి మహావాక్యమును అనుభవపూర్వకంగా తెలియజేస్తుంది.

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

**నవంబర్ 2021-**

3 బుధ - నరక చతుర్దశి

4 గురు - దీపావళి - ఉ. 11గం. శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

8 సోమ - నాగులచవితి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

15 సోమ - చిలుక ఏకాదశి -సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

16 మంగళ - క్షీరాబ్ది ద్వాదశి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

19 శుక్ర - కార్తీక గురు పూర్ణిమ - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

29 సోమ - శ్రీగురుదశమి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

**డిసెంబర్ 2021-**

3 శుక్ర - శ్రీ గురుదేవులు స్వస్వరూపలయం చెందిన తేదీ - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

9 గురు - సుబ్రహ్మణ్య షష్ఠి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

14 మంగళ - గీతాజయంతి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

16 గురు - ధనుర్మాస వ్రత ప్రారంభం

18 శని - మార్గశిర పూర్ణిమ, దత్త జయంతి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

25 శని - క్రిస్మస్ - ఉ11గం. శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం,భక్తసమారాధన.

29 బుధ - శ్రీగురుదశమి - సా. 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.


జనకుడు
మధుప
ఏం మహారాజా! అంతా సౌఖ్యమేనా? మీ సాధన బాగా జరుగుతోందా?
అంతా తమరి దయ గురుదేవా!
1


ఎంతైనా మన గురువుగారికి మనకన్నా రాజుగారంటేనే ఎక్కువ వాత్సల్యంరా!
అవునురా! ఆయనను చాలా ప్రత్యేకంగా చూస్తారు. గురువులు అయివుండి అలా చెయ్యవచ్చా?
2


కొన్ని రోజుల తరువాత.....
ఏం మహారాజా! ఎలా ఉన్నారు?
తమరి దయ వలన అంతా క్షేమం గురుదేవా!
3


మహారాజా! మహారాజా! తమరి రాజభవనం అంతా తగలబడిపోతోంది!
4


అసలీ దేహమే నేను
కానప్పుడు ఆ భవనం
మాత్రం నాదెలా
అవుతుంది?
భగవంతుని
నిర్ణయం ఎలా
ఉంటే అలా
జరుగుతుంది.
5


ఒరేయ్! మన గోచీలు
తగలబడిపోతున్నాయ్!
6


అమ్మో! అమ్మో! పద! పద!
7


ఏమర్రా! ఇప్పటికైనా అర్థమైందా జనక మహారాజుకు, మీకూ తేడా ఏమిటో? ఆయన అంతటి మహారాజు అయ్యుండీ ఎల్లప్పుడూ ఈ దేహం తాను కాననే విదేహ స్థితిలో ఉంటారు. మరి మీరు ఆశ్రమవాసం చేస్తూ కూడా గోచీలమీద వ్యామోహాన్ని పోగొట్టుకోలేకపోయారు. ఇకనైనా అసూయను వదలి చక్కగా సాధన చేసుకోండి.
8

# బాబూజీతో అనుభవాలు

(గత సంచిక తరువాయి) - వి. లక్ష్మీ నరసమాంబ

**మరొకసారి** ............ చిన్న సంఘటన జరిగింది. అది తలచుకుంటే నాకే చాలా ఆశ్చర్యం వేస్తుంది! (చాలా సంవత్సరాల క్రితం) ఒకసారి మాతాజీగారు హైదరాబాద్ ఆశ్రమానికి (పాత భవనానికి) వచ్చారు. అది తెలుసుకుని చాలా మంది వలెనే నేను కూడా ఉదయం 9-30గం.లకు ఆశ్రమానికి చేరుకున్నాను. వారు ఆశ్రమం బయట కుర్చీలో కూర్చుని, చుట్టూరా వున్న భక్తులను ఒక్కొక్కరినీ పేరుపేరునా పలుకరిస్తున్నారు. వారు వచ్చి నమస్కారం చేసుకుని వారు అడిగిన దానికి సమాధానం చెబుతున్నారు. ఆ సమయంలో వారణాసి సుబ్బరామయ్య శాస్త్రి అంటే మా బాబాయ్‌గారు వారికి కొంచెం దూరంలో సందేహిస్తూ నిలబడి వున్నారు. పిలిచినవారు మాత్రమే అమ్మ దగ్గరకు వెడుతున్నారు.

నాకా సమయంలో అనిపించింది "అమ్మ అందరినీ పలకరిస్తున్నారు, చివరకు దీర్ఘకాలం పరిచయం లేని నన్ను కూడా 'ఏమండీ! బాగున్నారా?' అని అడిగారు. పాపం నానయ్యగారు (అంటే మా బాబాయ్‌ని వారి కుటుంబం వారు ఆ పేరుతో పిలిచేవారు) మాతాజీగారికి చిరకాల సన్నిహితులు కదా! (వారికి మద్దెల నేర్పించాను - అని మా బాబాయ్ నాకు ఒకసారి చెప్పారు) వారిని పలకరించలేదే?' అనుకున్నాను. ఇలా అనుకున్నానో లేదో మరుక్షణమే ఆమె 'నానయ్యగారూ! అలా దూరంగానే నిలబడిపోయారే? రండి ఇలా!' అని పిలవడం, వారు ఆమెను సమీపించి, పాద నమస్కారం చేసుకుని, తన యోగక్షేమాల గురించి చెప్పడం జరిగింది. మన మనస్సులోని మాటను మహాత్ములు అలా తెలుసుకోగలుగుతారు!

## బాబు కోరేది - మనం చేసేది

ఇంతకీ బాబూజీకి నాకూ వున్న బంధం ఏమిటి? ఆయనను విశ్వసించడం, భక్తితో కొలవడం - మనకు నిరంతరంగా సంభవించే కష్టాల నుండి సులభంగా బయటపడెయ్యమని కోరుకోవడం, ఆయన వాటి నుండి మనల్ని గట్టెక్కించడం! ఇంతేనా? మరి ఇంకా ఏమైనా వున్నదా? అనునిత్యం మనం అనుభవించే సుఖదుఃఖాలకు అతీతంగా

మరొకటి వున్నది. అదేమిటంటే ఈ భవబంధాలకు దూరంగా మనస్సును వుంచుకోగలగటం! మన మనస్సులో పరమాత్మ స్వరూపమైన బాబూజీని ప్రతిష్ఠించుకుని నిత్యం సంతోషంగా వుండగలగటం!

ఆశ్రమంలో, లేక ఆ సత్సంగ సమావేశంలో వున్నంత వరకే మనస్సు ప్రాపంచిక విషయాదులకు దూరంగా వుంటుంది. అది కాగానే ఈ సంసార సాగరంలో నిత్యజీవితం అనే పడవను ఎక్కుతాం! ప్రయాణం సాగిస్తాం! మనస్సు తిరిగి కష్ట సుఖాల తాకిడికి ఊగిసలాడుతూ వుంటుంది. కష్టాలు వచ్చినప్పుడు ఒడ్డుకు ఎప్పుడు చేరుతామా అని ఎదురు చూస్తాం! సుఖంగా వున్నప్పుడు అది మరచిపోతాం! ఈ స్థితి మారేది ఎప్పుడు? ఎప్పుడు బాబూజీ యందు అచంచల భక్తితో మనస్సును లగ్నం చేసి, సుఖదుఃఖాలకు అతీతంగా వుండగలుగుతాం?

మనలో కొంతమంది భక్తులు సంసారానికి దూరంగా ఆశ్రమంలో సేవ చేసుకుంటూ వుండిపోయారు. వారికి ఆ గొప్ప మానసిక స్థితిని ప్రసాదించినది బాబూజీ కరుణయే! వారి అనుగ్రహం లేకుండా వారి దరి చేరగలమా? అలా కాక, దూరంగా వున్న వారిని కూడా బాబు తన రక్షణ కవచంతో క్రింద పడిపోకుండా కాపాడుతూనే వున్నారు. అందుకే 'నమ్మినవాడు బంగారు పిచ్చుకే!' అని బాబూజీ, మాతాజీ మాటిమాటికి చెబుతూ వుంటారు.

- సశేషం

చందాదారులకు విజ్ఞప్తి

సమర్థసద్గురు మాస పత్రికకు చందా కట్టుటకు ప్రక్కనవున్న క్యూఆర్ కోడ్(**QR code**)ను స్కాన్ చేసి ఆ వివరములను ఈ క్రింది నంబరుకు వాట్సప్ మెసేజి పెట్టవలెను. చందా వివరములు

రూ.60/- సంవత్సరమునకు;

రూ.250/- 5 సంవత్సరములకు;

రూ.1116/- 20 సంవత్సరములకు.

తెలియజేయవలసిన ఫోన్ నం. 8333808310

మేనేజర్

# గురుశక్తి

- పాలూరి కాళీ ప్రసాద్

అయస్కాంతం, ఇనుప ముక్క రెండింటిలోనూ ప్రతి ఒక్క అణువులో అయస్కాంత శక్తి, ఉత్తర దక్షిణ ధృవాలు వుంటాయి. అయితే అయస్కాంతంలో అణువులన్నీ ఒకే వైపుకి తిరిగి వుంటాయి. అందుకే దానిలోని ఆకర్షణ శక్తి బహిర్గతమవుతుంది. అదే ఇనుప ముక్కలో అణువులన్నీ తలోకవైపుకు తిరిగి వుంటాయి. అందుకే దానిలోని అయస్కాంత శక్తి అభివ్యక్తమవదు. మరి ఆ ఇనుమలోని అయస్కాంత శక్తిని బయటకు వెలికితీసి, దానిని ఉపయోగకరంగా చేయాలంటే అందుకు రెండు పద్ధతులు వున్నాయి.

దానిలో మొదటిది ఆ ఇనుప ముక్కను అయస్కాంతానికి దగ్గరగా చేర్చడం. అప్పుడు ఆ అయస్కాంతంలోని ఆకర్షణ శక్తికి ఆ ఇనుప ముక్కలోని అణువులన్నీ ఆకర్షింపబడి, ఒకేవైపుకు తిరుగుతాయి. అప్పుడు అది కూడా అయస్కాంతమే అయిపోతుంది. అయితే ఇది తాత్కాలికమే. అయస్కాంతం నుండి దూరం జరగగానే మళ్ళీ ఆ ఇనుప అణువులన్నీ వివిధ దిశలలోకి తిరిగిపోయి అది తన అయస్కాంత శక్తిని కోల్పోతుంది. శాశ్వతంగా అయస్కాంత శక్తిని పొందాలంటే ఆ ఇనుప ముక్క దీర్ఘకాలం ఆ అయస్కాంతాన్ని ఆశ్రయించి వుండాలి.

ఇక రెండవ పద్ధతి ఆ ఇనుమును అత్యధిక ఉష్ణోగ్రతకు వేడి చేయడం. అప్పుడు ఆ ఇనుములోని అణువులన్నీ ఒకేవైపుకి తిరిగి వాటిలోని అయస్కాంత శక్తి బహిర్గతమవుతుంది. నిజానికి మన భూగోళానికి వున్న అయస్కాంత శక్తి కూడా ఇలా వచ్చినదే. భూగోళం మధ్య భాగంలో ఇనుమనుతో నిండి, ఒక కొలిమిలా నిరంతరం మండుతూ వుంటుంది. అక్కడ సూర్యుని ఉపరితలం కంటే అధిక వుష్ణోగ్రత వుంటుంది. ఆ వేడికి ఆ ఇనుప ముద్ద అంతా ఒక మహా అయస్కాంతం లాగా మారి భూమికి అయస్కాంత శక్తిని ఇస్తోంది. నిజానికి భూమి చుట్టూ ఈ అయస్కాంత శక్తి  వలయం లేకపోతే సూర్యుని నుంచి వచ్చే హానికారక కిరణాలకు భూమి మీద జీవనం మనగలిగేది కాదు.

మన మనస్సు కూడా ఆ ఇనుప ముక్క లాంటిదే. అందులో అసంఖ్యాకమైన సంకల్పాలు, ఆలోచనలు నిరంతరంగా అనేక దిక్కులలో

ప్రయాణిస్తూ వుంటాయి. అందుకే మనకు మనోబలం, లేదా సంకల్పబలం లోపించి, మనలోనే నిక్షిప్తమై వున్న అనంతమైన ఆధ్యాత్మిక శక్తిని మనం అనుభవంలోకి తెచ్చుకోలేకపోతున్నాము. ఇలా అనేకాగ్రమై పలుదిశలలో పరుగులు పెట్టే మనస్సును ఏకాగ్రపరచి నిగూఢమైన ఆధ్యాత్మికశక్తిని మేలుకొలపటానికి కూడా పైన చెప్పిన రెండు మార్గాలే ఉపయోగపడతాయి.

ఇనుప ముక్కను అయస్కాంతం దగ్గరలో వుంచితే దానిలోని అణువులు ఏకాగ్రమైనట్లే నిరంతర భగవదాయత్త చిత్తులైన మహాత్ముల, గురువుల సన్నిధిలో మన మనస్సు ఏకాగ్రతచెంది, ప్రాపంచిక విషయాలను, బలహీనతలను అధిగమించి ఆధ్యాత్మిక శక్తిని అందుకోగలుగుతుంది. శ్రీ గురుదేవులు శ్రీబాబూజీ మహరాజ్‌వారు దసరా మహోత్సవాలలో జరిగే సంత్సంగాలలో ఒక్కొక్కసారి ఏడెనిమిది గంటలు నిర్విరామంగా బోధ చేసేవారు. అన్నిగంటలూ, సభలోని బాలుర నుండి వృద్ధుల వరకూ ఏ ఒక్కరూ కదలకుండా కూర్చుని శ్రద్ధగా వినేవారు. మరి మామూలుగా ఇంట్లో ఒక గంట ధ్యానమో, పూజో చేయాలంటేనే చాలా కష్టంగా వుంటుందే! వారి వారి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మనలో చాలామంది అన్ని గంటలు కదలకుండా, ఏ అవశిష్టాలకీ లేవకుండా కూర్చోలేమే? మరి అంతమందిని అంతసేపు ఏ శక్తి సర్వాన్ని మరిపించి కూర్చోబెట్టింది? అదే గురువుల ఆధ్యాత్మిక శక్తి.

అయస్కాంతానికే కాకుండా సృష్టిలోని ప్రతి వస్తువుకూ ఆకర్షణశక్తి వుంటుంది. అదే గురుత్వాకర్షణ శక్తి. ఒక వస్తువు ఎంత పెద్దదయితే దాని గురుత్వాకర్షణ శక్తి అంత ఎక్కువగా వుంటుంది. నిజానికి గురు అంటేనే పెద్ద, లేదా గొప్ప అని అర్థం. అందుకే మన సౌర కుటుంబంలోని నవగ్రహాలలో అన్నిటికంటే పెద్దదాన్ని గురుగ్రహం అని పిలుస్తాం. నిజానికి మన భూగోళంపై ఇంకా జీవనం నిలిచి వుండటానికి ఈ గురుగ్రహం కూడా ఒక ముఖ్య కారణమే. నిరంతరం అనేక గ్రహ శకలాలు, తోకచుక్కలు మన భూమి వైపుగా దూసుకుని వస్తూనే వుంటాయి. ఇందులో భూమిపై జీవరాశిని సమూలంగా నాశనం చేయగల పరిమాణం గలవి కూడా వుంటాయి. అయితే వాటిలో అధికభాగాన్ని గురుగ్రహం తన గురుత్వాకర్షణతో తనలోనికి లాక్కుని మన భూమిని రక్షిస్తూ వుంటుంది.

- సశేషం

# కైవల్యోపనిషత్

(గత సంచిక తరువాయి) - రేఖ

ఈ అనుభవాల ద్వారా మనకు ఏం తెలుస్తోంది అంటే, గురుసన్నిధానంలో జరిగేవి ఎంతో ఆనందదాయకమైన అనుభూతులు. వీటన్నిటికీ ఆధారం ఆ గురుపరబ్రహ్మమే. వారిలో నుంచే జనిస్తాయి, సర్వమూ అందులోనే వుండి, ఆ మహదానందానుభూతిలోనే లయమైపోతాయి అనే సత్యాన్ని ఇటువంటి సంఘటనల ద్వారా, వారి బోధల ద్వారా, ఉపదేశవాక్యాల ద్వారా, సాధకుడికి లక్ష్యార్థ సాధన ద్వారా, అసలు సత్యాన్ని అనుభవపూర్వకంగా పొందేటట్లు చేస్తారు. అటువంటి గొప్ప గురువుల సేవలో వున్నాము మనం. ఆత్మవిద్య మనది కాక ఇంకెవరిది అవుతుంది? బ్రహ్మానుభూతిని మనమే పొందుతున్నాము. మనం కైవల్యం అనే స్థితిలో వున్నాము. కైవల్యం అనేది బయట నుండి వచ్చేది కాదు. మనకి అది వడ్డించిన విస్తరి. అంటే అది ముక్త స్థితి. మనం బ్రతికి వుండగానే ఈ మనస్సు ద్వారానే మనం పొందే ముక్త స్థితి కైవల్యం.

శివసంకల్పం ద్వారానే సృష్టిలో ప్రతిదీ జరుగుతోంది. మనందరం నర్మదేశ్వరుడి (భగవంతుడి) ఒడిలో వున్నాం. (సత్సంగం శ్రీ శుక బ్రహ్మాశ్రమం కాళహస్తిలోని నర్మదేశ్వరుడి ఆలయంలో జరుగుతోంది). అలా భగవంతుడి ఒడిలో వున్నామనుకుంటే చాలదు. అది అనుభూతికి తెచ్చుకోవాలి. ఉదాహరణకి కైలాసం తీసుకుంటే, అక్కడ మనం పరస్పర వైర భావంగల జంతువులు కలసిమెలసి వుండటం చూస్తాం. అంటే పార్వతీ పరమేశ్వరుల సన్నిధిలో వైరము, దుర్గుణము మరియే ఇతర దుర్భావాలకి తావు వుండదని తెలుస్తుంది. వారికి భేద భావమనేది వుండదు. వారు సదా సమ భావన కలిగి వుంటారు. అందుకే వారు దేవదేవులయ్యారు. అట్టి పరిస్థితి, అంటే అభేద దృష్టి, సమదృష్టి కలిగి వున్న చోట పరస్పర విరుద్ధ స్వభావంగల జంతువులు ఏ వైరమూ లేకుండా కలిసి జీవించడానికి అవకాశం వున్నదని తెలుస్తోంది. ఇంత ప్రపంచలో వున్న ప్రకృతిని ఏకత్వానికి, సమత్వానికి తీసుకువచ్చే భగవత్సన్నిధిలో అసుర గుణాలతో, భేద దృష్టితో వుండగలమా?

తరించాలనే దృష్టి వుంటే తప్పక తరించి తీరుతాం, గురుదేవులు చెప్పింది చెప్పినట్లు చేస్తే. రోగం వస్తే డాక్టరుగారి దగ్గరకు వెళ్ళి, ఇంజెక్షన్ తీసుకోను, మందు వేసుకోను అంటే కుదరదు. వారు ఇచ్చిన మందు తీసుకోవాలి. వారు చెప్పిన పథ్యం కూడా చేయాలి. లేకపోతే రోగం తగ్గదు. పథ్యం చాలా ముఖ్యం. గురు సన్నిధానానికి వెళ్ళినప్పుడు మనలో వున్న దైవత్వాన్ని సిద్ధింపజేసుకునేందుకు మనకు కూడా పథ్యం వుంటుంది. అది మనసుకు పథ్యం. మనస్సుకి సాధనపరంగా వుపయోగపడే పరికరాలు పని చేయాలంటే మనలోని గుణాలు రహితం చేసుకోవాలి. మహాత్ములు మనస్సుని ఒక రాగి పాత్రతో పోల్చారు. ఏరోజు కారోజు రాగిపాత్ర శుభ్రం చేసుకోకపోతే, అది కిలుము పడుతుంది. అదే విధంగా రోజూ ప్రార్థనాదికాలతో, నామ స్మరణ, ధ్యానం, విచారణలతో మన మనసుకు వున్న బలహీనతలను రహితం చేసుకోవాలి. శ్రీగురుదేవులు ప్రార్థన కన్నా ధ్యానం, ధ్యానం కన్నా సంకీర్తన, వీటన్నిటి కన్నా విచారణ చాలా గొప్పది అని అంటూవుండేవారు.

ధ్యాన ప్రక్రియలో కూర్చున్నప్పుడు తాత్కాలికంగా సంకల్పవికల్పాలను నామజపంతో అరికట్టవచ్చు. కానీ, ఆ ప్రక్రియ ముగిసిన తరువాత మనస్సు మళ్ళీ నేను, నాది అనే భావనలతో, సంకల్పవికల్పాలతో ఆవరింపబడే అవకాశం వుంటుంది. సంకీర్తన చేస్తూ మనస్సు ఆ కీర్తన యొక్క భావనలో నిలచిపోవచ్చు. కానీ అది ముగియగానే, లేదా పాడుతున్న సమయంలోనే మనస్సు బయటకు వచ్చి, నేను ఇంత బాగా పాడుతున్నాననే అహం భావమో, లేకపోతే రాగతాళాల మీదకో వెళ్ళే అవకాశం వుంది. ఈ సందర్భంలో పెద్దలు ఈ మాయను, అహంకారమును చెరువులోని నాచుతో పోల్చారు. నీళ్ళు పట్టుకోవడానికి చెరువుకు వెళ్ళినప్పుడు బిందెతో పైన వున్న నాచును తొలగించి, బిందె ముంచుకుని పైకి తీయగానే మళ్ళీ నాచు ఆవరించినట్లు మనస్సు స్థితి కూడా ఆవిధంగానే వుంటుంది. పవిత్రమైన గంగానదిలో స్నానం చేస్తే పాపాలు పోతాయంటారు పెద్దలు. స్నానం చేసి ఒడ్డుకు రాగానే మాయ అనే నాచు వల్ల మానవుడు తిరిగి అవే పాపాలను చేయడానికి వెనుకాడడు.

- సశేషం

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమ కార్యక్రమాలు

**నవంబర్ 2021 -**

3 బుధ - మాస శివరాత్రి, నరకచతుర్దశి - సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

4 గురు - దీపావళి - అమావాస్య - సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన. రాత్రి 8గం.లకు టపాకాయలు కాల్చుట.

5 శుక్ర - కార్తీక శుద్ధ పాడ్యమి - ఆకాశదీప ప్రారంభం.

7 ఆది - నవంబర్ 7 నుండి 17 వరకు శ్రీరామలింగేశ్వర స్వామి వారికి పంచామృతాలు, నవరసాలతో ఏకాదశ రుద్రాభిషేకములు, లక్షబిల్వార్చన.

8 సోమ - నాగుల చవితి

15 సోమ - చిలుక ఏకాదశి - ఏకాహం, శ్రీసద్గురుపాదపూజ, సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతములు, భక్తసమారాధన

16 మంగళ - క్షీరాబ్ది ద్వాదశి - శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

18 గురు - జ్వాలాతోరణం, శ్రీరామలింగేశ్వరస్వామివారి నగరోత్సవం

19 శుక్ర - (కార్తీక) గురు పూర్ణిమ - సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

22 సోమ - నవంబర్ 22 నుండి 29 వరకు శ్రీ సద్గురుదేవుల ఆరాధనా మహోత్సవములు.

29 సోమ - శ్రీ గురుదశమి - శ్రీ సద్గురుదేవుల మహాభిషేకము, శ్రీసద్గురు పాదపూజ, దీపోత్సవము, శ్రీసద్గురు ఆరాధన.

30 మంగళ - శ్రీసద్గురు దీక్షలో వున్నవారికి హెూమం.

**డిసెంబర్ 2021 -**

1 బుధ - హెూమం పూర్ణాహుతి, దీక్షా విరమణ

2 గురు - మాస శివరాత్రి

3 శుక్ర - శ్రీగురుదేవులు స్వస్వరూప లయం చెందిన తేదీ - శ్రీ సద్గురుపాదపూజ, భక్తసమారాధన.

4 శని - అమావాస్య

9 గురు - సుబ్రహ్మణ్య షష్ఠి

14 మంగళ - గీతాజయంతి

16 గురు - ధనుర్మాస వ్రత ప్రారంభం - ప్రతిరోజు ముకుందమాల, తిరుప్పావై, మహర్షుల చరిత్రలు, శ్రీమదాంధ్రమహాభాగవత ప్రవచనము, సత్సంగం జరుగును.

18 శని - మార్గశిర పూర్ణిమ, దత్త జయంతి - శ్రీసద్గురుపాదపూజ

25 శని - క్రిస్మస్ - సత్సంగం, శ్రీ సద్గురుపాదపూజ

29 బుధ - శ్రీ గురుదశమి - సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ

# అక్క మహాదేవి

సేకరణ - మురళీ

అక్క మహాదేవి కర్ణాటకలోని షిమోగా సమీపంలోని ఉడుతడి గ్రామంలో సుమతి, నిర్మలశెట్టిదంపతులకు జన్మించింది (క్రీ.శ.1130). పార్వతీదేవి అంశతో జన్మించినట్లు భావించిన తల్లిదండ్రులు మహాదేవి అనిపేరుపెట్టారు. కుటుంబ సంప్రదాయాన్ని అనుసరించి బాల్యంలోనే శివదీక్ష, పంచాక్షరీ మంత్ర ఉపదేశం జరిగాయి.

ఉడుతడిని పాలించే రాజు కౌశికుడు ఒకనాడు నగరంలో ఊరేగుతుండగా, బాల్య చాపల్యంతో రాజును మేడలపై నుండి చూస్తూ ఉన్న బాలికలలో అందాల సుందరి మహాదేవి అతని కంటబడింది. వెంటనే ఎలాగైనా ఆమెను తన రాణిగా చేసుకోవాలని తలచి మంత్రిని మహాదేవి తల్లిదండ్రుల వద్దకు పంపాడు. వారు అంగీకరించక పోవడంతో మంత్రి వారిని అధికార దర్పంతో భయపెట్టాడు. తల్లిదండ్రుల అవస్థ గమనించిన మహాదేవి ఒక ఉపాయమాలోచించి, రాజు తాను విధించే మూడు కోర్కెలు చెల్లిస్తే తాను వివాహమాడగలనని, ఏ ఒక్కదానికి భంగం వాటిల్లినా తాను స్వతంత్రురాలినై వెళ్ళిపోతానని తెలిపింది. రాజు అంగీకరించడంతో మహాదేవి రాజ మందిరం ప్రవేశించి నిత్యం లింగపూజ చేస్తూ, గురు జంగములకు తోడ్పడుతూ, అనుభవ మంటపములో పాల్గొంటూ కాలం గడపసాగింది.

కొంత కాలానికి కౌశికుడు ఆమె వ్రతానికి భంగం కలిగించాడు. ఒకనాటి రాత్రి ఆమె పడక గదిలో నిద్రిస్తుండగా తమ కుటుంబ ఆరాధ్య గురువైన గురులింగదేవుడు వచ్చాడని తెలిసి ఆమె ఉన్నపాటున (దిగంబరిగా) బయటికి వచ్చి గురుదర్శనంచేసుకొనగా, వస్త్రాలు ధరించి రావలసిందిగా గురులింగదేవుడు ఆమెను ఆజ్ఞాపించాడు. ఆమె ధరిస్తున్న చీరను కౌశికుడు లాగేస్తూ, "పరమభక్తురాలివి గదా, నీకు వస్త్రం ఎందుకు?" అని అపహాస్యం చేశాడు. తక్షణం ఆమె నిడువైన కేశాలను మరింత పెద్దవిగా చేసి శరీరాన్ని కప్పివేసిగురుదర్శనం చేసుకుంది. అప్పటినుండి మహాదేవి వస్త్రాలు ధరింపక జీవితాంతం కేశాంబరిగానే ఉండిపోయింది. రాజమందిరం నుండి బయటపడిన

మహాదేవి అనేక కష్టాలను ఎదుర్కొని కళ్యాణ పట్టణం చేరుకుంది.

అనుభవ మంటపానికి అధిపతి ప్రభుదేవుడు ఆమెను పరీక్షించి మంటప ప్రవేశం కల్పిస్తాడు. బసవేశ్వరుడు ఆమె తేజస్సుకు, వైరాగ్యానికి ముగ్ధుడైనాడు. అనుభవ మంటపంలోని వారందరూ ఆమెను అక్కగా భావిస్తారు. ఆనాటి నుండి ఆమె అక్క మహాదేవిగా ప్రఖ్యాతిచెందినది. ఆమె మహాలింగైక్యం కావాలని ప్రభుదేవుని ప్రార్థించింది.ప్రభువు శ్రీశైలంలో ఐక్యం అవ్వమని చెప్పారు. ఎంతో కష్టపడి ఆమె శ్రీశైలం చేరుకుంది. అనతికాలంలోనే ఆమె శ్రీశైల మల్లిఖార్జునిలో ఐక్యమైపోయింది. అక్క మహాదేవి ప్రసిద్ధిచెందిన శివ భక్తురాలు. గోదాదేవి వలెనే ఈమె శ్రీశైల మల్లీశ్వరుణ్ణే తన పతిగా భావించి, తన కోరికను కఠోర నియమాల ద్వారా సాధించింది. ఈమె వీరశైవ ఉద్యమాన్ని స్థాపించిన బసవేశ్వరుని సమకాలికురాలు. కన్నడ సాహిత్యంలో అక్క మహాదేవిగేయాలు గోదాదేవి తిరుప్పావైతో సాటిరాగలవి.

**మన ఆశ్రమ హాస్పిటల్ డాక్టర్లు మరియు సిబ్బంది అవసరార్థులకు నిరంతరం వైద్యసేవ అందిస్తూ వున్నారు. సెప్టెంబర్ 2021లో 1266 పేషంట్స్‌కి ఉచితంగా వైద్యసేవలు అందించటమే కాకుండా, 106 స్కానింగులు, 33 కాన్పులు మరియు 5 పెద్దాపరేషన్లు పూర్తిగా ఉచితముగా చేయడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున వైద్య సేవలు అందించిన వైద్యులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ మహత్కార్యానికి సహాయ సహకారాలు అందించిన భక్తులు మరియు దాతలకు శ్రీ గురుదేవులు అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యాలను, ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.**

**కార్య నిర్వాహక వర్గము**

**SHKVPB Trust Hospital**

# నిరీక్షణ

తమిళ మూలం - శ్రీ వి. ఆర్ . సంపత్
తెలుగు అనువాదం - శశికళా దివాకర్

**శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే**
**సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే!**

అనాదిగ కొనసాగుచున్న మానవ మనుగడలో ప్రతి మానవునికీ తన జీవితంలో నచ్చనటువంటి విషయమంటూ ఒకటి ఉంటుందీ అంటే అది కేవలం 'నిరీక్షణ' మాత్రమే అని ఖచ్చితంగా చెప్పవచ్చును. ఒకరు వస్తారనో లేక ఒకానొక సంఘటన కోసరమో మనం ఎదురు చూస్తున్నప్పుడు, కాలము వృధాగా గడచిపోతోంది అనిపించడం సహజంగానే మనందరికీ కలిగే ఒక అనుభూతి.

ప్రియుని కొరకు ప్రేమాతిశయముతో ఎదురుచూసే ప్రేయసి, భర్తరాక కొరకు ఒళ్లంతా కళ్ళుచేసుకుని వాకిట ముంగిట నిలిచి, రోడ్డువైపు తదేక దృష్టిసారించి ఆశతో ఎదురుచూసే భార్య, పిల్లవాడు పాఠశాలనుండి ఇంకా తిరిగి రాలేదేయని పరితపించిపోతూ తపనతో ఎదురుచూసే తల్లి, తాను ప్రయాణించబోవు రైలుబండి కొరకు సహనంతో ఎదురుచూసే ప్రయాణికుడు, ప్రభుత్వము ప్రకటించిన ఉచిత గృహములు, గృహోపకరణ సామగ్రి, రాయితీలు మున్నగువాని కొరకు గంపెడాశతో ఎదురుచూసే నిరుపేద మానవుడు, వైద్యశాలలో తనను పరీక్షించుటకొరకు వచ్చు వైద్యునికొరకు ఆత్రుతతో ఎదురుచూసే రోగి. వీటన్నింటికీ మించినది సప్తగిరులపై వెలసిన ఆ ఆనందనిలయ వాసుని దివ్యదర్శనం కొరకు బారులుగా తీరియున్న వరుసలలో గంటల కొలదీ వేచియుండి, భక్తితత్పరతతో ఎదురుచూసే భక్తుల నిరీక్షణే!

ఈ విధంగా ఎవరైనా సరే వారికందరికీ అనుక్షణం నిరీక్షణమే. ఆశగా ఎదురుచూడడంతో మొదలయ్యే ఈ నిరీక్షణ కాస్సేపటికి నిస్సత్తువగాను, ఇంకాస్సేపటికి చిరాకుగా మారుట సహజసిద్ధమైన చర్యే. ఏదేమైనా నిరీక్షణ మాత్రం ఒకరకమైన వేదనయే అని చెప్పవచ్చును. అటువంటి ఒకానొక అనుభవం నా ఈ ప్రయత్నమునకు కారణ భూతమైనది.

సుమారుగా ముప్ఫైఐదు సంవత్సరాలకు ముందు ఒకరోజు జరిగిన సంఘటన ఇది. ఆంధ్ర రాష్ట్రంలో గుంటూరు జిల్లా సమీపమున గల శ్రీ కాళీ వనాశ్రమ పీఠాధిపతియైన శ్రీ శ్రీ శ్రీ హనుమత్కాళీ వరప్రసాద బాబూజీ మహరాజ్ గారిని దర్శించుకొను నిమిత్తమై విజయవాడనుండి నేను, నా ప్రియస్నేహితుడైన చిరంజీవి బయలుదేరాము. ఆశ్రమంలో జరుగుతున్న సాయంకాల ప్రార్థనలో పాల్గొనిన పిమ్మట, గురుమహరాజ్ గారికి మేము వచ్చినట్లు ఒక శిష్యునితో కబురంపి, మేము ఆయన గది వెలుపల ఆయన పిలుపు కొరకు నిరీక్షిస్తూ కూర్చున్నాము.

కొంతసేపు తరువాత, ఒక భక్తుడు వచ్చి, 'బాబుగారు మొదట మిమ్మల్ని భోజనం చేయమన్నారు. ఆ తరువాత కలుస్తామని తెలియజేయ మన్నారు" అని చెప్పాడు.

సుమారుగా రాత్రి ఎనిమిది గంటల సమయానికి భోజనం ముగించి, మేమిద్దరం ఆశ్రమమందలి ధ్యానమందిరంలో కూర్చుని, బాబుగారి కొరకు ఎదురుచూస్తున్నాము. కాలం అలా గడచిపోసాగింది. అర్ధరాత్రి పదకొండు గంటల సమయం కావచ్చింది. సద్గురువులనుండి మమ్మల్ని కలవబోవు సూచనగా సమాచారమేమీ రాలేదు. నిశిరాత్రి గడుస్తున్న కొలదీ మాకు సద్గురువులను ఇంక కలవలేమేమోయను సందేహావేర్పడింది. 'సరే! ఇంకొక మారు వచ్చి ఆయనను దర్శించుకుందాములే!' అని మనసులో భావించినా, ఆయన ఉత్తరువు లేకుండా మేము ఆశ్రమమును వీడి బయటకు వెళ్ళడానికి మాకు మనసు అంగీకరించలేదు.

ఆకస్మాత్తుగా, "మిమ్మల్ని చాలా సమయం వేచియుంచానా!?" అంటూ బాబుగారి మధురమైన గొంతు వినిపించింది. బాబూజీ ధ్యానమందిరం లోనికి అప్పుడే ప్రవేశిస్తున్నారు.

- సశేషం

# సద్గురు

- సుషుమ్న ప్రసాద

బ్రహ్మజ్ఞానమును సాధించి, ఆత్మజ్ఞానమును పొందటానికి సద్గురు ఆవశ్యకత ఎంతో ప్రధానమైనది. మామూలుగా మానవుని స్వభావం ఎలా వుంటుందంటే, నేను చాలా మేధావిని, అనేక గ్రంథాలను కూలంకషంగా చదివి, సారాన్ని గ్రహించి కృతార్థుడనయ్యాను. కాబట్టి సర్వశాస్త్రపారంగతుడనైన నావంటి వానికి సద్గురువుతో పని ఏమున్నదనే అహంకారముతో, అతిశయముతో ప్రవర్తిస్తూ, ఆత్మజ్ఞానము చేతిలో వలిచిపెట్టిన అరటిపండు వంటిదని భ్రమిస్తూ, తన గోతిని తానే తవ్వుకుని పతనమవుతాడు. అహంకారమనేది చాప క్రింద నీరులాగా ప్రవేశించి తన పతనానికి దారితీస్తుందని గ్రహించడు.

మానవుడు సంఘజీవి. సంఘముతో సంగమనేది తనకు తెలియకుండానే ఏర్పడుతుంది. జన్మనివ్వడానికి తల్లిదండ్రులు ఆధారభూతులయ్యారు. జన్మించిన తరువాత ఏ వ్యక్తి కూడా తనంతట తాను పెరిగి పెద్దవాడై, విజ్ఞానాన్ని సాధించడం లేదు. శైశవంలో తల్లి బిడ్డకు పాలు ఇచ్చి, మలమూత్రాలను శుద్ధి చేసి పెంచుతుంది. శిశువుకు ఎంత ఆహారమివ్వాలో అంత ఇచ్చి, మాటలు, నడక నేర్పి మార్గదర్శకంగా నిలుస్తుంది. అందుచేతనే మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యదేవో భవ అన్నారు. అంటే ఎవరికైనా తల్లి ప్రధమ గురువు. తరువాత మాతృప్రేమ గారాబంతో బిడ్డ పెడదారిని పడకుండా, తండ్రి రక్షణ శిక్షణలతో రెండవ గురువు అవుతాడు. తల్లిదండ్రులిద్దరికీ మమకారం వుంటుంది కాబట్టి, బాలుడు లేదా బాలిక విజ్ఞానాన్ని సాధించడానికి గురువు ఎంతో ఆవశ్యకము. అందుచేత ఆచార్యదేవో భవ అన్నారు. కనుక తనంతట తానే సర్వమూ సాధించగలననే స్వాతిశయము పతనానికి దారితీస్తుంది.

సద్వస్తువును తెలియజేసి, సత్యమార్గములో సుగమంగా నడిపించి, ఆత్మానందానుభూతిని ప్రసాదించేవాడే సద్గురువు. తాను ఆచరించి, తన్ను ఆశ్రయించిన వారిచేత ఆచరింపజేసేవాడు కాబట్టి ఆచార్య దేవుడయ్యాడు. **శ్రద్ధావాన్ లభతే జ్ఞానం** - అన్నారు భగవద్గీతలో. అంటే శ్రద్ధ లేనిదే జ్ఞానం లభించదని అర్థం. శ్రద్ధాభక్తులనేవి శిష్యునకు వుండవలసిన ప్రాథమిక లక్షణాలు. ఆ లక్షణాలు కలవాడు సద్గురుమూర్తి అనుగ్రహానికి పాత్రుడై, ఆత్మానందమును చూరగొంటాడు. విశ్వాసమనేది

పునాదిరాయి వంటిది. విశ్వాసము లేనివాడు ఎంత విజ్ఞానవంతుడు, ప్రజ్ఞావంతుడు అయినా తన ధ్యేయమైన ఆధ్యాత్మిక శిఖరాన్ని అధిరోహించలేడు. ఈ విషయాన్ని సిద్ధిపొందిన మహాత్ములందరూ తెలియజేశారు. ఉదాహరణకు పరమ భక్తశిఖామణియైన త్యాగరాజ స్వామి గురుమూర్తి యొక్క ఆవశ్యకతను తెలిపారు. 'గురువు లేక ఎటువంటి గుణిక తెలియబోదు' అనే కీర్తనలో వివరంగా తెలిపారు. ఆ కీర్తనలో యిలా చెప్పారు.... 'ఎంతటి సద్గుణ సంపన్నుడైనా, కామక్రోధాదులను తప్పించుకోవడానికి గురువు అత్యావశ్యకము. ఈ సంసార విషయమునందు మోహమును పారద్రోలి, తత్వబోధను చేసే సద్గురువు మిక్కిలి ప్రయోజనకారి. విషయాదులను అధిగమించి, విశ్వేశ్వరునిలో లయమవడానికి, సద్గురువు లేనిదే సాధ్యము కాదు. అట్టి సద్గురువు యందు గాఢమైన విశ్వాసమే శిష్యునకు శ్రీరామ రక్ష! అంతేకాక, ప్రాపంచిక విషయాదులలోనే ఎంతటి జ్ఞానమున్నది! వైద్యశాస్త్రముకాని, సాంకేతిక పరిజ్ఞానము నందు కాని, ఆర్థిక వ్యాపార రంగాలలో కాని ఉన్నత విద్యావేత్త కావడానికి ఆచార్యుని అండదండలు, మార్గదర్శకము కావాలి.

వేయేల! అవతారపురుషులైన శ్రీరామచంద్ర ప్రభువు, శ్రీకృష్ణ పరమాత్మ గురువుల వద్ద విద్యను ఎందుకు అభ్యసించారు? సకల విద్యలకు మూల పురుషులు వారే కదా! కాని సర్వమానవాళికి ఆదర్శప్రాయులై, గురువు లేని విద్య గుడ్డివిద్య. సంసారమనే సాగరాన్ని అలవోకగా దాటి, నిత్యానంద తీరము చేరడానికి గురుమూర్తిని మించిన నావిక, నాయక శిఖామణి లేరని తెలియజేసారు. అంతేకాక, మనస్సు బహు చంచలమైన విషయాదుల వైపు, స్థిరత్వమనేది లేక పరుగిడుతూ వుంటుంది. గుఱ్ఱం లాగా పరుగులెత్తే మనస్సుకు కళ్లెం వేయగల సమర్థుడు సద్గురుమూర్తి మాత్రమే. నిలకడలేని మనస్సుతో ఏమీ సాధించలేడు. అందుచేత నిలకడలేని మనస్సును సద్గురుని యందు లగ్నం చేస్తే, అది చంచలత్వాన్ని కోల్పోతుంది. పరశువేది సంపర్కంతో ఇనుము బంగారముగా మారునట్లు, గురుదేవుని హస్తమస్తక స్పర్శ శిష్యుని కాంచనంగానే కాకుండ, మరొక పరశు వేదిగా కూడా మారుస్తుంది.

- సశేషం

# సమర్థ సద్గురునాథుని దివ్య చరిత్ర

## శ్రీహరి రావుగారితో శ్రీ బాబు

- కీ.శే. విజయేశ్వరానంద ప్రసాద్

9-12-1966 : ఈ రోజు శ్రీ బాబు కలకత్తా ప్రయాణమై వెడుతుంటే, శ్రీహరిగారు శ్రీబాబుతో ఏలూరు స్టేషనుకు వెళ్ళారు. అప్పుడు శ్రీహరిగారు "బాబూ! రాముడు, కృష్ణుడు యిద్దరికి భేదం లేదు గదా! మరి హనుమానుని రమ్మనమని కృష్ణుడు కబురు పంపితే హనుమానుడు వెళ్ళలేదెందుకని? హనుమానుడు జ్ఞాని కాదా?" అని అడిగారు.



శ్రీ బాబు "మహా పతివ్రత వద్దకు ఎవరైనా వచ్చి 'మిమ్మల్ని  ఎవరో రమ్మన్నా"రని పిలిస్తే ఆమె వెడుతుందా? అదే 'మీ భర్తగారు పిలుస్తున్నా'రంటే వెంటనే బయల్దేరి వెడుతుంది కదా! అలాగే భక్తుడు తాను నమ్మిన భగవంతుని తన నిజనాధునిగా, తన సర్వస్వంగా భావిస్తాడు. నిరంతర రామనామ స్మరణలో రోమ రోమము నిండిన హనుమకు 'రాముడు రమ్మన్నాడు' అన్న మాట వినబడితే చాలు, ఎగిరి గంతు వేసి వస్తాడు. రామనామ తత్పరుడైన అతనికి 'కృష్ణుడు పిలుస్తున్నాడు' అని మరొక పేరు వినబడితే కదలడు. 'రామారావు' అన్న పేరున్న అతని యింటికి ఎవరైనా వెళ్ళి 'రామయ్యా' అని గాని, 'రామం' అని గాని, 'రామశాస్త్రి' అని గాని పిలిస్తే పలుకుతాడా? 'రామారావు' అని పిలిస్తే, 'ఇదిగో వస్తున్నా'నని వెంటనే వస్తాడు. ఈ దేహానికి పెట్టుకున్న పేరుకే మానవుడు యింత అతుక్కు పోయినప్పుడు, తనువు, మనస్సు, వాక్కు మూడింటితోను త్రికరణ శుద్ధిగా 'రామ' నామానికి అతుక్కుపోయిన హనుమలో మరొక నామానికి తావెక్కడిది? హనుమ లక్ష్యార్థం రామ నామమే!" అని చెప్పారు.

23-12-1966 : 'నడిపల్లి' అనే ఊరి దగ్గరలో ఆశ్రమం కోసం స్థలం చూడటానికి వెళ్ళి వచ్చారు. 'బాగానే ఉన్నది' అన్నారు.

9-3-1967 : మహాశివరాత్రి ముంజవరపుకొట్టులో జరిగింది. అంతర్వేదిలో భక్తులందరితో శ్రీ బాబు సముద్ర స్నానాలు చేశారు.

25/26-3-1967 : ఫాల్గుణ పూర్ణిమ గుంటూరులో పాండుగారింట్లో జరిగింది.

10-4-1967 : ప్లవనామ సంవత్సరాది పండుగ గుంటూరులో పాండుగారింట్లో జరిగింది.

14-4-1967 : సుశీల "నీ దయ చాలును రా" అనే పాట పాడింది. శ్రీ బాబు చక్కని బోధను అందించారు. "తృప్తి అనేది ఉండాలి. కోరికలు పెట్టుకుంటే భక్తులు పొందేది దు:ఖమే. ఎండమావులలో నీరు ఎంత ఉంటుందో, లౌకిక విషయాలలో సుఖం అంతే ఉంటుంది. రాధ తన ఆత్మేశ్వరుడైన కృష్ణ ప్రభువుకు తన్ను తాను సర్వసమర్పణ చేసుకున్నది. అది ఏ కోరికతో గాని, సంకల్పముతోగాని కాదు. రుక్మిణిలాగా పట్టమహిషి కావాలని కోరిక లేదు. నా నాధుడు నా మాట జవదాట రాదని సత్యభామ వలె భావించలేదు. పోనీ ఆ దివ్య నాధుని శిరస్సుపై నెమలి పింఛము తాను కావాలని గాని ఆశించలేదు.

"ప్రభూ! మోక్ష ప్రదములైన నీ దివ్య చరణారవిందములపై ఘల్లు ఘల్లు మని కదలాడుతూ, ఆ నాదంతో 'ఓం' అనే ప్రణవనాదాన్ని అనుసంధానం చేసుకుని జపిస్తూ మురిసిపోతూ, మేను మరచిపోయే మువ్వలలో నేను కూడా ఒక మువ్వను కాగలిగితే చాలు ప్రభూ! ఆ వరం అనుగ్రహించు" అని వేడుకుంది.

"అంత భాగ్యం కూడా కోరను ప్రభూ! బృందావన సుందర వన భూములలో నీవు సంచరిస్తుంటే, చిగురుటాకుల కంటె మృదువైన నీ చరణములకు అంటుకుని ధన్యత్వాన్ని పొందిన గడ్డి పరకలలో ధూళి కణములలో, నేను కూడా ఒక గడ్డి పరకనో, ధూళికణమునో కాగలిగినా నా జన్మ ధన్యము అవుతుంది ప్రభూ!" అని మరొక భక్తుడు కనయ్యకు విన్నవించుకున్నాడు.

ప్రభువు పాదాలకు భక్తుడు ఎలా అతుక్కుని పోవాలంటే -బల్లి గోడకు అతుకున్నట్లు అంటే చాలదు. ఎందుకంటే బల్లి పడిపోవచ్చును. - శరీరానికి పుట్టుమచ్చ వలె అతుక్కుపోవాలి. ఇక ఆ పుట్టుమచ్చను ఆ శరీరం నుంచి ఎవరూ తొలగించలేరు. అంతటి ఆత్మ సమర్పణ చేసుకో గలిగినవారే జీవన్ముక్తులు. రాధ, గోపికలు, అక్రూరుడు, ఉద్ధవుడు, జితేంద్రియుడైన మారుతి, గుహుడు, శబరి మొదలైన మహాభక్తులు జీవన్ముక్తులు" అన్నారు శ్రీబాబు.

- సశేషం

విష్ణు  కథలు -రమణ ప్రసాద్

(గత సంచిక తరువాయి)

## శ్రీ కులశేఖరాళ్వారులు

భాగవతార్చనలో ఆయన కాలం గడిచేది. నిత్యం శ్రీరంగం పోవటానికి సన్నద్ధులయ్యేవారు. ఆయనను వారించటానికి మంత్రులు భాగవతులను తీసికొని వచ్చేవారు. వారి సేవలో తన శ్రీరంగ యాత్రను విరమించుకొనేవారు. రాజ్య పరిపాలనా విధులను కూడా ప్రక్కన పెట్టి భాగవతులను సేవించి ఆనందించేవారు. ఈ ప్రీతిని కూడా తగ్గించాలని మంత్రులు భాగవతులలో కూడా దోషాలుంటాయని తెలిస్తే వారి ఆరాధన మానివేస్తారని తలచి, "భాగవతులలో కొందరు స్వామి నగలు అపహరించారని ప్రభువుకి నివేదించారు. శ్రీకులశేఖరులు "సర్వస్వము భగవానునిదే అని భావిస్తారు శ్రీవైష్ణవులు. వారు భగవద్ద్రవ్యాన్ని ఎన్నటికీ అపహరించరు" అని బుసలు కొడుతున్న కోడెత్రాచును ఒకకుండలో ఉంచి, "శ్రీవైష్ణవులు ద్రవ్యాపహారులు కారు" అని ప్రమాణం చేసి కుండలోనుంచి పామును చేతితో తీశారు. ఆ పాము వారిని కాటు వేయలేదు. ఇది చూసి మంత్రులు సిగ్గు పడ్డారు. భాగవతుల వైభవాన్ని ఈ విధంగా ప్రకాశింపచేసిన మహనీయులు శ్రీ కులశేఖరులు. ద్రవిడభాషలోఆయనను "కులశేఖర ప్పెరుమాళ్" అని పిలుస్తారు. "పెరుమాళ్" అంటే మహాపురుషుడు" అని అర్థం. ద్రవిడ భాషలో "పెరుమాళ్ తిరుమొళి" అనే గ్రంథాన్ని ఆయన రచించారు. అందులో తాము ఎప్పటికీ శ్రీ వేంకటాచలపతి సన్నిధిలో ఉండాలని కోరుకొన్నారు. ఆ కొండమీద తాము ఏ రూపంలోనైనా చాలు. ఒక చెట్టుగాగాని, పుట్టగాగాని, పక్షిగాగాని స్వామి ఆరాధనలో ఉంటే చాలున"ని కోరుకొన్నారు. నిత్యం భగవానుని సేవిస్తూ, గర్భాలయ ప్రధమ ద్వారంగా ఉండేటట్లు అనుగ్రహించమని స్వామిని ప్రార్థించారు.



భగవంతునితో సాయుజ్యం, లేక సారూప్యం కావాలని కోరుకుంటారు

కొందరు. కాని కులశేఖరులు, "శరీరంతో సుఖ దుఃఖాలు అనుభవించినా బాధ లేదు. కాని నా మనస్సులో భగవంతుని విస్మృతి లేకుండా అనుగ్రహించమని ప్రార్థించారు. వారు ఆ స్థితిని అనుభవించటమే గాక నారాయణ మంత్రం పలకండని లోకులకు ఉపదేశించారు. "అహో జనానాం వ్యసనాభి ముఖ్యం" "అయ్యో! ఏమి ఈ వ్యసన లాంపట్యం" అని విచారించారు. ఇట్టి భగవద్భక్తి, భాగవత భక్తి రూపు దాల్చిన మహానుభావులు శ్రీ కుల శేఖరులు. శ్రీవైష్ణవ స్వరూపాన్ని లోకానికి చాటిన మహనీయులు వారు. వారు రచించిన గ్రంథం "ముకుందమాల". ఇందులో 40 శ్లోకాలు మాత్రమే ఉన్నాయి. చిన్న గ్రంథమైనా, దీనిని పారాయణ చేసేవారు సకల పురుషార్థాలకు చరమసీమ అయిన భగవత్సాన్నిధ్యాన్ని పొందుతారు" అని వారే స్వయంగా చెప్పి ఉన్నారు.

"తేయాంతి సిద్ధిం పరమాంచ వైష్ణవీం" – వైష్ణవుడవు కావాలని ఉంటే ముకుందమాల చదవమని చెప్పారు.

ఘుష్యతే యస్యనగరే రంగయాత్రా దినే దినే ।
త మహం శిరసా వందే రాజానం కుల శేఖరమ్ ॥

" శ్రీరంగనాధుని సేవించటానికి రోజూ శ్రీరంగానికి ప్రయాణం కట్టేవారు. రోజూ చాటింపు వేసేవారు. అట్టి కుల శేఖర మహారాజుకు శిరసా ప్రణమిల్లుతున్నాను."

శ్రీబాబూజీ మహరాజ్ వారు, శ్రీ మాతాజీ వారు, శ్రీ కుల శేఖరులు వ్రాసిన "ముకుందమాల"లోని శ్లోకాలు ఎన్నో సార్లు తమ అనుగ్రహభాషణములలో ఉగ్గడించి, ఆ శ్లోకార్థాలను వివరించేవారు. వారు మెచ్చిన మచ్చు తునకలైన కొన్ని శ్లోకాలను,వాటి తాత్పర్యాల వివరణనిస్తున్నాము. వాటిని చదివిన వారిలో భగవద్భావం తప్పక వెల్లి విరుస్తుంది.

శ్లో ॥ ముకుంద మూర్ధ్నా ప్రణిపత్య యాచే
భవంత మేకాంత మియంత మర్థం
అవిస్మృతిః త్వచ్చరణారవిందే
భవే భవే మే ఽ స్తు భవత్ప్రసాదాత్ ॥

తా ॥ ముకుందా! నీకు మ్రొక్కి నేను ప్రార్థించునదేమనగా, నీ పాదారవిందములను జన్మ జన్మలకు మరువకుండునట్లు అనుగ్రహింపుము.

- సశేషం

## భక్త మహాశయులకు విజ్ఞప్తి

సమర్థ సద్గురు శ్రీశ్రీశ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద బాబూజీ వారు భక్తులందరికీ ప్రసాదించిన మహా ప్రసాదం "శ్రీ సద్గురుదేవుల ఆరాధనా మహెూత్సవములు". ఈ సంవత్సరం ది.22-11-2021 నుండి ది.1-12-2021 వరకు శ్రీకాళీవనాశ్రమంలో జరుగనున్నవి. వార్షికంగా పాల్గొంటున్న భక్తులు on line లో వారి పూజలు ముందుగా నమోదు చేసుకొనే ఏర్పాటు ఈ సంవత్సరం కూడా చేశాము. పూజ రుసుము చెల్లించటానికి ఈ QR కోడ్ స్కాన్ చేసి phone pay/Google pay/ paytm ద్వారా పంపవచ్చును. తరువాత మీ గోత్రము, పేరు, పూజ చేసుకొనే తేదీ, 8333067877 నంబరుకి మెసేజ్ పెట్టాలి. బ్యాంక్ ద్వారా పంప దలిచేవారు ఈ ఫోన్ నంబరుకి ఫోన్ చేసి అకౌంట్ నంబరు తెలుసుకొనగలరు.




Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - PALURI SIVA RAMA KALI PRASAD

## శ్రీ కాళీ వనాశ్రమంలో జరిగిన శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవ దృశ్యములు



నాట్య ప్రదర్శన ఇచ్చిన చిన్నారులతో శ్రీ మాతాజీ



రథోత్సవం



గురుపూజ

REGD. NEWS MAGAZINE PERIODICAL
Posted on 5th and 6th of every month.

RNI No.: 37804/1981
Postal Regd. No. : GTR/27/2021-2023





పెదనిండ్రకొలను ఆశ్రమ శాఖలో శ్రీ మాతాజీ వారి జన్మదిన కార్యక్రమ దృశ్యములు

If undelivered please return to
SAMARDHA SADGURU
Sri Kali Gardens Ashramam - 522 508,
Guntur Dist., A.P.